



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

ఆదివారం, 19 అక్టోబర్ 2025

పేజీలు 8


# స్వచ్ఛాంధ్ర.. స్వర్ణ ఆంధ్రకు తూట్లు

- కనీసం పర్యవేక్షించని ఉన్నతాధికారుల వ్యవహారం
- కేవలం ఫోటోలకు ఫోజులిస్తున్న సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ, అడ్మినిస్ట్రేటర్లు
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మారని అధికారుల తీరు
- మొద్దు నిద్రలో అధికారులు








**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 18:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి తూట్లు పొడుస్తున్నారు. కనీసం ప్రధాన విభాగాలలో పేరుకుపోయిన చెత్తను తొలగించే నాథులే కరువయ్యారో. కేవలం మూడవ శనివారం వస్తే ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆసుపత్రిని అత్యంత స్వచ్ఛంగా తీర్చిదిద్దామని కోజూలకు ఫోజులు ఫోటోలు దిగడం తప్ప ఆసుపత్రిలో రోజురోజుకు అపరిశుభ్రత నిలయంగా మారింది. ఎక్కడ చూసినా చెత్త మయంగా దర్శనమిస్తోంది. ఈ వ్యవహారంపై వరుసగా కథనాలు వస్తున్న చిత్తశుద్ధి లేని అధికార యంత్రాంగం కీలకమైన సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ, అడ్మినిస్ట్రేటర్లు కనీస బాధ్యతను కూడా తీసుకోకుండా సంబంధిత శానిటేషన్ కాంట్రాక్టర్ తో చీకటి ఒప్పందం కుదుర్చుకొని ఆసుపత్రి వ్యవహారాలను పూర్తిగా గాలికి వదిలేసారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజురోజుకు జరుగుతున్న నిర్లక్ష్యపు వ్యవహారంపై కనీస బాధ్యతాయుతమైన వ్యవహారం కూడా చేయకపోవడంపై వారి తీరు తీవ్ర విమర్శనానికి తావిస్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో శానిటేషన్ వ్యవహారంలో సంబంధిత అధికారులకు ప్రతినెలా వస్తున్న మామూల్ల వ్యవహారంతో వారు నోరు మెదపకుండా ఉన్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ప్రధాన విభాగాలలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతున్న తమ కార్యాలయంలో ఏసీల మాటున ఉంటున్న అధికారులకు వాటి దుర్వాసన ఏమాత్రం తెలియడం లేదు. ఏనాడైనా తమ కార్యాలయం వదిలి విభాగాలను పరిశీలిస్తే వారికి రోగుల బాధలు తెలుస్తాయని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తమ ఏసీ కార్యాలయాలను వదిలి ఆసుపత్రి ప్రాంగణంలో నెలకొన్న చెత్తను తొలగించండి అని కోరుతున్నారు.

## సూర్య వరుస కథనాల ఎఫెక్ట్

### అధిక వసూళ్లపై మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీకు నోటీసులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు చేరవేయడంలో మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీ డెలివరీ బాయ్స్ నిర్ణీత ధరల కంటే రూ.40లు అదనంగా వసూలు చేయడంపై ఇటీవల సూర్యదినపత్రికలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలపై అనంతపురము రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమార్ స్పందించి సీఎస్‌డిటి బాషాను విచారించి నోటీసులను అందచేయాలని ఆదేశించారు. ఈ క్రమంలోనే తహశీల్దార్ ఆదేశాల మేరకు సీఎస్‌డిటి బాషా శనివారం మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి వెళ్లి నోటీసులను అందచేశారు. ప్రభుత్వ సబ్సిడి గ్యాస్ సిలిండర్ల సరఫరాలో నిర్ణీత ధరలనే వసూలు చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశాలుంటే... మల్లికార్జున గ్యాస్ ఏజెన్సీ బాయ్స్ గ్యాస్ సిలిండర్ల సరఫరాలో వినియోగదారుల నుంచి రూ.40లు అధికంగా ఎందుకు వసూలు చేస్తున్నారని, దీనిపై మూడు రోజుల్లో సంజాయిషీ రాసివ్వాలని, లేకపోతే ఏజెన్సీపై తగిన చర్యలు తీసుకోబడతాయని నోటీసులో తహశీల్దార్ తెలియజేశారు. ఇదే తరహాలో గ్యాస్ సిలిండర్ల సరఫరాలో అధిక వసూలు చేస్తున్న మిగిలిన ఏజెన్సీలపై కూడా రెవిన్యూ, పౌరసరఫరాల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి .. పేదల నుంచి అక్రమ వసూళ్లను అరికట్టేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సూర్య ఎఫెక్ట్

## అనుమతులు లేకుండా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు

### జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** – ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా అటువంటి వారి పై చట్టపరంగా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. టపాసుల విక్రయాలు జరిగే ప్రాంతాలలో జాగ్రత్తలు, సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు తెలియజేయాలన్నారు. చట్టం సూచించిన నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు. కేటాయించిన ప్రదేశాలలోనే దుకాణాలు ఏర్పాటు చేసుకుని టపాసుల విక్రయాలు చేయాలన్నారు. నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. లైసెన్స్ లు కల్గిన దుకాణదారులు

మిగతా 4లో

## అనంతలో 118 టపాసుల దుకాణాల ఏర్పాటుకు అనుమతులు

- ఆర్డీవో, డీఎస్పీ సమక్షంలో లాటరీ విధానం ద్వారా ఎంపిక
- అనుమతులు పొందిన దుకాణాదారులు నిబంధనల ప్రమాణలన్నింటిని పాటించాలి: ఆర్డీవో,డిఎస్పీ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము నగర శివారులోని సవేరా హస్పిటల్ సమీపంలోని జీఎస్ఆర్ మైదానంలోనే ఈ ఏడాది కూడా దీపావళి టపాసుల విక్రయాల దుకాణాలను ఏర్పాటు చేయనున్నారు.టపాసుల విక్రయాల దుకాణాల అనుమతుల కోసం ధరఖాస్తు చేసుకున్న వారికి శనివారం నగరంలోని కృష్ణా కళామందిర్‌లో అనంతపురము ఆర్డీవో కేశవనాయుడు, డీఎస్పీ శ్రీనివాస్‌రావు, అనంతపురము అర్బన్ తహశీల్దార్ హరికుమర్ ఆధ్వర్యంలో లాటరీ విధానం ద్వారా దుకాణాల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.ఇందులో 118 దుకాణాల ఏర్పాటుకు లాటారీలు తీశారు. ఈ లాటరీలో పేర్లు వచ్చిన వారందరికి దుకాణాల నెంబర్లు కేటాయింపుబడ్డాయి. ఈ సందర్భంగా అనంతపురము ఆర్డీవో కేశవనాయుడు మాట్లాడుతూ అనంతపురము రూరల్, అర్బన్‌కు పరిధి నుంచి టపాసుల దుకాణాల విక్రయాల అనుమతి కోసం 148 ధరఖాస్తులు రాగా..ఆ ధరఖాస్తులను రెవిన్యూ,పోలీసు అధికారులు స్క్రూట్ని నిర్వహించి..124 ధరఖాస్తులను అర్హతగా నిర్ణయించాబడ్డారన్నారు. వీటిని జిఎస్టీ, ఫైర్‌సేఫ్టీ అధికారులకు నివేదించగా..వారు చలానా చెల్లించిన 118 మంది లిస్టును అందచేశారన్నారు. ఆ జాబితా ప్రకారమే 118 మందికి లాటారీ ద్వారా దుకాణాల నెంబర్లు కేటాయించామని ఆర్డీవో తెలిపారు.దుకాణాలు కేటాయింపబడిన వారందరూ ప్రభుత్వ నియమ నిబంధనలు..అగ్నిప్రమాద నివారణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రతలు పాటించాలని తెలియజేశారు. డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ లాటరీ ద్వారా దుకాణాలు కేటాయింపుబడిన వారందరూ..రెండు దుకాణాల మధ్య 8 అడగులు దూరం ఉండాలని, ఇసుక, డ్రమ్ముల్లో నీరు,ఉంచుకోవాలని, అగ్నిప్రమాద నివారణ పరికరాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. టపాసులను కొనుగోలు చేసేందుకు వచ్చే ప్రజలందరూ నిర్ణయించిన పార్కింగ్‌లోనే వాహనాలను పార్కింగ్ చేసి..దుకాణాల వద్దకు వెళ్లి టపాసులను కొనుగోలు చేయాలని..కొనుగోలు సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏవో కుళ్లాయప్ప, డిప్యూటి తహశీల్దార్ మంజునాథ్, ఆర్ఐ యువతేజ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, విఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## పయ్యావుల బ్రదర్స్ శ్రీనివాసులు, ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల పరిధిలోని అరవకూరు గ్రామానికి చెందిన కనగానపల్లి శిరీష,భర్త కనగణపల్లి విజయకుమార్,కి 98,150 రూపాయలు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్ ను శనివారం అనంతపురం పయ్యావుల సోదరుల నివాసం యందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాకు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేసినందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు, రాష్ట్ర సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు ఎన్డీఏ కూటమిప్రభుత్వానికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరవకూరు టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ ప్రసాద్, టీడీపీ మండల నాయకులు పుట్టానరేష్,గ్రామ టీడీపీ నాయకులు బందే అంజి.కురుబ శ్రీనివాసులు, బంది సంగప్ప,నూరి,బట్టి సంగప్ప,పూజారి సుబ్బారాయుడు,కురుబ యల్లప్ప. ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి స్కూల్లో దీపావళి వేడుకలు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు లో శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు విద్యార్థినీ విద్యార్థులతో దీపావళి పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థులకు కరస్పెండెంట్ హేమ, ప్రిన్సిపాల్ శ్రీధర్ విద్యార్థులకు తెలియజేశారు. దీపావళి ముందస్తు సంబరాలను చిచ్చుబుడ్డిలు, కాకర పువ్వులు, టపాసులతో అంగ రంగా వైభవంగా సంతోషముగా జరుపుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పిల్లలతో బాణా సంచాలు కల్పించారు. ఉపాధ్యాయులకు, టీచర్లకు, విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేపట్టారు.ఈ సంబరాల్లో పిల్లలతో పాటు పాఠశాల, టీచర్లు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని ముందస్తు దీపావళి పండుగ ఘనంగా జరుపుకున్నారు..

## గుండుమల ఉన్నత పాఠశాలలో ఘనంగా హరిత దీపావళి సంబరాలు

మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమల ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు శనివారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,సుకన్య, ఆధ్వర్యంలో హరిత దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా..ప్రధానోపాధ్యాయురాలు, సుకన్య,దీపావళి, వేడుకలను ఉద్దేశించి మాట్లాడుతూ..హరిత దీపావళి అనేది పర్యావరణ రహిత పద్ధతులతో పండగను జరుపుకోవడాన్ని సూచిస్తుందన్నారు. ఈ దీపావళి సంబరాల్లో పటాకుల వినియోగాన్ని తగ్గించి మట్టి దీపాలతో దీపాలు వెలిగించడం మన సంప్రదాయం. మరియు



ఎలక్ట్రికల్ బల్బులకు బదులుగా సోలార్ లేదా ఎల్ఈడి,బల్బులను ఉపయోగించాలని అంతేకాకుండా రంగులద్దిన పటాకులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో రంగోలిలు వేయడం వంటి పద్ధతులను అవలంబించాలని గ్రామాల్లో ప్రజలకు మన వంతుగా అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్,చంద్రమోహన్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య



మడకశిర రూరల్ న్యూస్: ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం రోజు జరిగింది.స్థానికుల వివరాల మేరకు సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఛత్రం పంచాయతీ ఈచలడ్డి,గ్రామానికి చెందిన మనోజ్ కుమార్,బుల్లసముద్రం, జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్నాడు. విద్యార్థి మనోజ్,తన స్వగ్రామం ఈచలడ్డిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మనోజ్ కుమార్,ఆత్మహత్య చేసుకుని చనిపోవడానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేజీబీవీ పాఠశాలలకు నిధులు కేటాయించాలి

**బ్రహ్మసముద్రం కేజీబీవీ పాఠశాలలో మరణించిన విద్యార్థిపై సమగ్ర విచారణ జరిపించాలి**

**ఎస్ ఎస్ ఏ కార్యాలయం ఎదుట ఏఐఎస్ఎఫ్ నాయకుల ధర్నా**



అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలలకు నిధులు కేటాయించి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎస్ఏ పి ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, సూపరింటెండెంట్ పెద్దయ్య కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షు, కార్యదర్శి మంజునాథ్ ఉమామహేష్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ పాఠశాలలకు సంబంధించి గత ప్రభుత్వం నాడు నేడు కింద చేపట్టిన పనులు 80 శాతం పూర్తికాగా ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం కేజీబీవీకి సంబంధించి ఎక్కడా కూడా పెండింగ్ లో ఉన్న పనులు చేపట్టకుండా కేజీబీవీ పాఠశాలలను గాలికి వదిలేసిందన్నారు. కావున వెంటనే పెండింగ్ లో ఉన్న పనులకు సరిపడ నిధులు కేటాయించి పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ కి సంబంధించి ప్రతి పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేయాలినీ, ప్రహరీ గోడలు నిర్మించాలనీ, ప్రతి తరగతికి సంబంధించి ప్రతి సబ్జెక్టుకు బోధనేతర పోస్టులు భర్తీ చేయాలనీ కోరారు. అదేవిధంగా ఎవరైతే కేజీబీవీ పాఠశాలలో స్థానికంగా లేని ఎస్ ఓ లపై తక్షణమే చర్యలు తీసుకుని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కేజీబీవీ పాఠశాలకు పెండింగ్లో ఉన్న నిధులు కేటాయించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి త్రిలోక్ నగర సహాయ కార్యదర్శి బాబ్జాన్ నగర నాయకులు సాయి ఆఫాన్ మహేష్ సన్నీ రాజు సంతోష్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం వన్ టౌన్ పరిధిలో మిస్సింగ్ కేసు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్. అనంతపురం నగరంలోని వన్ టౌన్ పరిధిలో గఫూర్ కాలనీలో నివాసం ఉంటున్న సాయి గోపిక.ఎస్ఆర్ఐటి కళాశాలలో మూడో సంవత్సరం బీటెక్ చదువుతుంది గత వారం రోజులుగా కాలేజీకి లేటుగా వస్తున్నారని ఫిర్యాదు రావడంతో సాయి గోపిక తల్లిదండ్రులు మందలించారు దీంతో మనస్తాపానికి గురైన సాయి గోపిక నిన్నటి దినం. తెల్లవారుజామున నాలుగు గంటలకి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయింది తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు వన్ టౌన్ సీఐ, తెలియజేశారు.



## విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి.

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పుట్టపర్తి ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర బిస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ పుట్టినరోజున ఒక మొక్కను నాటి దానిని మీరు పాఠశాలలో చదివినంత కాలం సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. అంతేకాక గ్రామాల్లో, మీ నివాసాల్లో, పాఠశాలలో శుభ్రత పరిశుభ్రతను పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తో పాటు ఉపాధి హామీ ఏపీఓ వరప్రసాద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యఘర్ " కు కేంద్ర ప్రభుత్వం రాయితీలు

**ప్రజలకు అవగాహన కల్పించండి.**

**ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఎన్నో రాయితీలు, ప్రోత్సాహకాలతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన" సూర్యఘర్" కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి, అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ నాయుడు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సూర్యఘర్ (రూఫ్ టాప్ పై సోలార్ ప్యానెల్స్) ఏర్పాటుపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యఘర్ ద్వారా సొంతంగా విద్యుత్ తయారు చేసుకోవడానికి ప్రభుత్వం కిలోవాట్ కు రూ.30 వేల సబ్సిడి అందజేస్తుందన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణాలు కూడా అందించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలకు పూర్తి ఉచితంగా, బీసీ సామాజిక వర్గానికి అదనంగా రూ.20 వేల సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో కనీసం 10 నుండి 20 ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం తగ్గించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్ , గుమ్మగట్ట ఏఈ లు బాలచంద్ర, సలీం, లక్ష్మిరెడ్డి, బాలచంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, వార్డు ఇంచార్జి నాగరాజు నాయక్ తో పాటు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# పుట్టగొడుగులు తినోళ్లకు సంపూర్ణ ఆరోగ్యం

- పెంపకం పై కృషి విజ్ఞాన కేంద్రం శిక్షణ కార్యక్రమం
- సద్వినియోగం చేసుకున్న గ్రామీణ యువత, ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాలు



శింగనమల పీసీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: తక్కువ పెట్టుబడితో పండిస్తే ఎక్కువ లాభాలు ఇచ్చే పుట్టగొడుగులు తినోళ్లకు తిన్నంత సంపూర్ణ ఆరోగ్యం సిద్ధింప చేస్తుందని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శనివారం కే వి కే రెడ్డిపల్లిలో పుట్టగొడుగుల పెంపకం సాగు పై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా ఐదు రోజులుగా(14.10.2025 నుండి 18.10.25) నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమన్ని గ్రామీణ యువత మరియు మహిళా ఉద్యోగులకు స్వయం సహాయక సంఘాలకు ఆదాయ వనరుగా పుట్టగొడుగుల సాగు యొక్క ప్రాధాన్యతను వివరించడం లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని డా. ఎస్.ఎన్. మల్లీశ్వరి సాధినేని , కార్యక్రమ కోఆర్డినేటర్, కేవీకే రెడ్డిపల్లి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డా. కె. సుధా రాణి , గృహ విజ్ఞాన శాస్త్రవేత్త నిర్వహించారు, ఈ కార్యక్రమ లో భాగంగా వారికి పుట్టగొడుగుల పోషక విలువలు, వివిధ రకాల పుట్టగొడులు వాటిని పెంచే పద్ధతులు , మన ప్రాంతానికి అనువైన పుట్టగొడుగు రకాలను తెలియచేసారు, వీటి తో పాటు పుట్టగొడుగుల పెంపకం లో ఎదురుకునే సమస్యలను వాటి నివారణ చర్యలను వివరించడమైనది. శిక్షణలో పాల్గొన్న వారికి పుట్టగొడుగుల సాగు విధానం, సంరక్షణ మరియు మార్కెటింగ్ పై నిపుణుల సూచనలు, ప్రాక్టికల్ ప్రదర్శనలు ఇవ్వబడ్డాయి. మూడు రోజులపాటు శిక్షణకు హాజరైన ప్రతి ఒక్కరితో మష్రూమ్ బెడ్స్ తయారీ లో ప్రతి చర్యను వారితో చేపించడం జరిగింది. ఈ కార్యక్రమ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారి ఉమా మహేశ్వరమ్మ వచ్చి వారి అమూల్యమైన సందేశాని ఇచ్చి , పుట్టగొడుగుల సాగు ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశాలను వివరించారు.వారికి ధ్రువీకరణ ను అందించడం జరిగింది.

# కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి, సంక్షేమం

### బెలుగుప్పలో సర్వసభ్య సమావేశం..ఎంపీపీ పెద్దన్న

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీవో లక్ష్మీనారాయణ, తహసిల్దార్ అనిల్ కుమార్, నాయకులు జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ ప్రసాద్, తగ్గుపర్తి రాధాకృష్ణ, సునీల్, రాధాకృష్ణ, పాల్గొని కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకెళ్తాందని, డీఎస్సీ ద్వారా 16,000మంది యువతకు ఉద్యోగాలు వచ్చాయని, తల్లికి వందనం కింద రూ.15000, ప్రకారం 67లక్షలు విద్యార్థులు తల్లులకు, అన్నదాత సుఖీభవ కింద మండలంలో 9782మంది రైతులకు 6కోట్ల 85 లక్షల రూపాయలు, పిఎం కిసాన్ కింద 50లక్షల మందికి 11 వేల కోట్ల రూపాయలు, అర్హత ఉన్న కుటుంబానికి ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు జరిగిందన్నారు. మండలంలో పెన్షన్లు 5692మందికి గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో ఒక ఎకరాకు కూడా డ్రిప్పు సౌకర్యాన్ని కల్పించలేదని. ఏ పీ ఎమ్ ఐ పి ద్వారా 7000ఎకరాలకు మండలంలో అర్హులైన 1745 మంది రైతులకు డిప్ సౌకర్యంకల్పించే విధంగా చర్యలు తీసుకున్నారని. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కృషి వల్ల అనంతపురం రాయదుర్గం రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి, బూదిగుమ్మ వద్ద 92 కోట్ల, మండలంలోని మూడు బీటీ రోడ్లకు నిధులు మంజూరు చేసి మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని. నాయకులు మాట్లాడుతూ హార్టికల్చర్ సెక్టర్ కళ్యాణదుర్గం నుండి ఉరవకొండ శాఖ కిందకి తీసుకురావాలని సమావేశంలో తీర్మానం చేయాలని, రెవెన్యూ వారు




బెలుగుప్ప గ్రామంలో ఇంటి స్థలాలు ఇవ్వడం గురించి, అలాగే అగ్రికల్చర్ గోడౌన్ చుట్టూ ముల్లుకంపులు పెరిగి పోవడానికి వీలు లేకుండా ఉందని ఎంపీపీ నిధులతో కల్వర్టును నిర్మించి వర్షపు నీరు నిలువ లేకుండా చేసి ముళ్ళకంపలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ నిధులు ఉన్నాయని వీధిలైట్లు గాని లేని వారూ అధికారులకు తెలపాలన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది వేలపాల లేకుండా విధులకు హాజరవుతున్నారని, ఎంపీడీవో తనిఖీ చేపట్టి వారిపై చర్యలు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పుష్పావతి, రేఖమ్మ ఏవో పృథ్వీ సాగర్, ఈఓఆర్డి గోపాల్, విద్యుత్ అధికారి గంగాధర్ శెట్టి, పి ఆర్ జె పరశురాం, ఐసిడిసి సూపర్వైజర్ రమాదేవి, హెల్త్ పద్మావతి, ఏపీఎం సురేఖ, హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్, ఏపీఎంఐపీ మల్లేష్, హార్టి కల్చర్ అధికారి కృష్ణ తేజ, ఏపీవో మురళీకృష్ణ బీసీ హాస్టల్ అధికారి నాగరాజు, సర్పంచులు రామ్మోహన్ చౌదరి, రామిరెడ్డి, సాలిబాయి ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం

### స్వర్ణాంధ్రప్రదేశ్ - స్వేచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో విద్యుత్ డివిజనల్ అధికారి రాజశేఖర్



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్రప్రదేశ్ - స్వచ్ ఆంధ్ర ప్రదేశ్ అనే కార్యక్రమాన్ని చేపట్టింది. పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ డివిజనల్ అధికారి వి రాజశేఖర్, ఏఈ జయ కృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ డివిజనల్ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని విద్యుత్ సిబ్బందితో కలిసి, చేపట్టమన్నారు. విద్యుత్ కార్యాలయ ఆవరణంలో సిబ్బందితో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని, పరిశుభ్రతను పాటించి, కాలుష్య నివారణకు ప్రతి నెలలో ఒకరోజు వాహన రహితంగా ప్రయాణించాలని ఆయన సూచించారు. అనంతరం విద్యుత్ కార్యాలయ ఆవరణంలో సిబ్బందితో కలిసి, విద్యుత్ డివిజనల్ అధికారి రాజశేఖర్ స్వర్ణాంధ్రప్రదేశ్ స్వచ్ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదిక్ వైద్యాధికారి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

కంబదూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణం నందు శనివారం పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా ఆయుర్వేదిక్ వైద్యాధికారి రాధాకుమారి ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి నెల మూడవ శనివారం ఆవరణంలో మొక్కల్ని నాటి సంరక్షిస్తున్నామని ఆమె చెప్పారు. పచ్చదనం - పరిశుభ్రత ఎక్కడ ఉంటుందో అక్కడ ఆరోగ్య సంపద ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ న్ కమలమ్మ, సూపర్వైజర్ లీలావతి, హెల్త్ అసిస్టెంట్ గోపాల్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : సంతే కొండాపురం గ్రామంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బ్రమ్మసముద్రం మండలంలోని సంతేకొండాపురం గ్రామంలో సర్పంచ్ వనిత మల్లి ఆధ్వర్యంలో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణంలో మొదటిగా మొక్కలు నాటారు అనంతరం గ్రామ వీధులలో అవగాహన ర్యాలీ ప్రదర్శన ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు ఓబులేష్, పంచాయతీ కార్యదర్శి అనిత, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఎంఎల్ హెచ్ పి సల్మా, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాల్తూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర ఆరోగ్యాంధ్ర




**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండలంలోని పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర ఆరోగ్యాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛమైన గాలి అన్న అంశంపై హెల్త్ సూపర్వైజర్లు సుధాకర్, యశోదమ్మ ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి అందాలంటే పచ్చదనాన్ని పెంపొందించాలని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే చెట్లు వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాయని చెప్పారు. కలుషిత వాతావరణం నిర్మూలించేందుకు గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ రామాంజనమ్మ, స్టాఫ్ నర్స్ కల్పన, హెల్త్ అసిస్టెంట్ ఎం నాగరాజు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది విజయ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవాలయంలో మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయి బ్రాహ్మణులు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులకు కుల దైవము, ఆయుర్వేద మూల పురుషుడు శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనంజయ తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు జరగాలని నాయి బ్రాహ్మణులు కోరిక నెరవేరలేదని, రాబోవు రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఋషివర్మ, వైస్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, సభ్యులు నారాయణస్వామి, అశోక్, శ్రీనివాసులు, మధు, ఈశ్వరప్ప, రమేష్ బాబు, హరీష్, నాగరాజు, విజయ్, లక్ష్మన్న, శివానంద తదితరులు పాల్గొన్నారు.

## వాయు కాలుష్యం నియంత్రించడం మనందరి బాధ్యత

### ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించి, సామూహిక రవాణాన్ని ఉపయోగించడంతో వాయు కాలుష్యాన్ని తగ్గిం చవచ్చని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఆదినారాయణ తెలిపారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డి ఆదినారాయణ ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛమైన గాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ విద్యార్థుల చేత కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటించి, వారి చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎ స్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి. వెంకటరాముడు, ఎం. పరమేష్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ రమేష్ బాబు, ప్రశాంత్, సీతారామ గుప్తా, రామాంజనేయులు, ప్రభాకర్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యం గురించి అవగాహన



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని దోసలోడికి ఒకటి మరియు రెండు అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ డి కృష్ణవేణి మాట్లాడుతూ వర్షాలు పడినప్పుడు విషపూరితమైన పాము, తేలు, జెర్రీ లాంటి వాటికి పిల్లలు దూరంగా ఉండాలని తెలిపారు. అలాగే గర్భిణీ స్త్రీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ నందిని, ఏ డబ్ల్యూ డబ్ల్యూ ఎస్ సురేఖ, నాగవేణి హెచ్ ఎస్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చీడ, పీడల పై రైతులకు అవగాహన సదస్సు

### సబ్సిడీ సద్వినియోగం చేసుకోండి - శాస్త్రవేత్త యుగంధర్



కుందుర్పి, మేజర్ న్యూస్ : మామిడి రైతులకు ఉద్యానవన శాఖ అధికారుల నుంచి సబ్సిడీ సద్వినియోగం చేసుకోవాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త యుగంధర్ రైతులకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మలయనూరులో ఉద్యానవన శాఖ అధికారి గౌసియా ఆధ్వర్యంలో మామిడి పంట చీడ పీడలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉద్యాన అధికారి, గౌసియా మాట్లాడుతూ ఉద్యాన శాఖ 2025- 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి ఎమ్ఐడిహెచ్, ఆర్కేవై- 40 నుంచి 50% రాయితీ కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

◆ రచ్చకెక్కుతున్న సానిటేషన్ సూపర్వైజర్ల వ్యవహారం
◆ చోద్యం చూస్తున్న సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ, అడ్మినిస్ట్రేటర్లు
◆ నోరు మెదపని వైనంపై సర్వత్ర విమర్శలు
◆ భారీ మొత్తంలో ముడుపులు అందాయని విమర్శలు
◆ దిగజారుతున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి విలువలు



# ఆసుపత్రిలో డిష్యుం.. డిష్యుం

**అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 18**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గొడవలకు దొంగతనాలకు కేంద్రంగా మారిన వైనంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నెలసరి మామూళ్ల మత్తులో తగుతున్న అధికార యంత్రాంగం వ్యవహారం సర్వత్ర అభాసుపాలు అవుతోంది. ఏళ్ల తరబడి ఆసుపత్రి ప్రాంగణంలో వివిధ విభాగాలలో విధులు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తరువాత కాంట్రాక్టర్ మారారని నూతన కాంట్రాక్టర్ శానిటేషన్ పనులను చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏళ్ల తరబడిగా విధులు నిర్వహిస్తున్న వారు తమకు అవసరం లేదని వీరిలో గ్రాడ్యుయేషన్ అర్హత లేదని వారిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. వారి స్థానంలో నూతనంగా విధులకు చేర్చుకొని సూపర్వైజర్ పోస్ట్ కు ఐదు లక్షల మేర వసూలు చేస్తున్నట్లుగా తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో భాగంగానే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సూపరింటెండెంట్, ఆర్ ఎం ఓ లు, అడ్మినిస్ట్రేటర్ లకు ఒక్కొక్కరికి ఒక్కొక్క రేటును




నిర్దేశించి వారికి అందించాల్సిన మొత్తాన్ని అందిస్తున్నారు. దీంతో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం మధ్యాహ్నం సూపర్వైజర్లు, మేనేజర్ ల మధ్య ఒకరిపై ఒకరు విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఏకంగా నూతనంగా వచ్చిన మేనేజర్ సూపర్వైజర్ లను విచక్షణ రహితంగా దాడి చేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కనీసం నోరు కూడా మెదపలేని ఉన్నతాధికారుల వ్యవహారంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నూతన కాంట్రాక్టర్ అందించిన ముడుపులతో వీరి నోర్లు మూసుకుని పోయాయని విమర్శిస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలో గత కొన్ని రోజులుగా కాంట్రాక్టర్ కానీ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వీరి వ్యవహారంలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ఆసుపత్రి భ్రష్టు పడుతున్న వీరు మాత్రం కనీస చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆసుపత్రిలో జరుగుతున్న రోజురోజు వ్యవహారాలతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు తప్ప అధికార యంత్రాంగం కు మాత్రం చీమ కుట్టినట్లుగా కూడా లేకుండా పోయింది. దీంతో ప్రస్తుతం ఆసుపత్రి వ్యవహారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో పంచాయితీకి దారితీసింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అధికారులు ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. శానిటేషన్ విభాగానికి సంబంధించిన వారు శానిటేషన్ పై కాకుండా ఘర్షణలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## అనుమతులు లేకుండా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

*మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా మందుగుండు సామాగ్రి కలిగి ఉన్నా, తయారుచేసినా లేదా అనధికార ప్రదేశాలలో నిల్వ ఉంచినా,విక్రయాలు జరిపినా అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. టపాసుల దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో పని చేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించే విధంగా చూసుకోవాలన్నారు. దీపావళి పర్వదినం రోజున జిల్లా ప్రజలు ఆనందంగా జరుపుకోవాలన్నారు. టపాసులు కాల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రమాదం చోటు చేసుకున్నా, అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 112 లేదా డయల్ 100 కి గాని లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు గాని సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.*



## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర

**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్:** ప్రతినెలా మూడవ శనివారం జరుగు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అశోక్ నగర్ హరిహర టెంపుల్ దగ్గర నిర్వహించారు. అక్టోబర్ నెల 2025 కు సంబంధించి స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర థీమ్ స్వచ్ఛమైన గాలి ఇందులో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో నగర కమిషనర్ బాలస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాకీర్, సంబంధిత నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్వయుజ మాసం ద్వాదశి సందర్భంగా రుక్మిణి పాండురంగ స్వామి కళ్యాణం

అనంతపురం, మేజర్ న్యూస్, అక్టోబర్ 18: పవిత్ర చాతుర్మాస సందర్భంగా సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డా.విజయసాయి కుమార్ 18వ చాతుర్మాస దీక్షలో భాగంగా చతుర్మాసం లోని 8 ద్వాదశి లలో 8 విశేష కళ్యాణాలను నిర్వహించదలచారు. అందులో భాగంగా ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షంద్వాదశి నాడు శనివారం శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి వారి కళ్యాణాన్ని తపోవనం లోని శివశక్తి సాయి దేవాలయం లో నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం శ్రీ పాండురంగ స్వామి వారి సుప్రభాత సేవ తో ప్రారంభమై అనంతరం అభిషేకం,విశ్వక్షేన ఆరాధన లిరుక్మిణి సహిత పాండురంగ స్వామి వారి కళ్యాణాన్ని దేవరకొండ బాలాజీ శర్మ స్వామి పర్యవేక్షణలో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయసాయి కుమార్ నిర్వహించారు. అనంతరం ప్రసాద వినియోగం, ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ప్రాంతాలలో నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవాలయ ధర్మకర్త శ్రీరాములు,దేవేంద్ర, రాఘవేంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చాతుర్మాస మాసంలో ఎనిమిది ద్వాదశలో జరిగే విశేష కళ్యాణంలకు శ్రీమతి వై రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ మాతృమూర్తి ఒక్కరే ఆర్థిక సహాయం అందిస్తున్నారు.



## శాస్త్రీయ ఆలోచనతోనే దేశాభివృద్ధి సాధ్యం

**-డాక్టర్ పి.ప్రసూన**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ అభివృద్ధి శాస్త్రీయ ఆలోచనతోనే సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన తెలియజేశారు.జన విజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం బైరవనగర్ లోని ప్రతిభ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జరిగిన పాఠశాల స్థాయి చెకుముకి సంబరాలకు ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు ఆకలి కోసం వేటతో మొదలైన శాస్త్రీయ ఆలోచన నేడు ఇంతటి సాంకేతిక అభివృద్ధికి కారణమైందని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి జన విజ్ఞాన వేదిక ఎన్నో ఏళ్లుగా కృషి చేస్తుందని అది స్కూల్ స్థాయి నుంచే మొదలవుతుందని నేటి విద్యార్థులే రేపటి పౌరులు కాబట్టి శాస్త్రీయ దృక్పథం వాళ్ల నుంచి ప్రారంభం అవ్వాలని అన్నారు.పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీసి,సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం చెకుముకి కార్యక్రమంలో కరస్పాండెంట్ కొండారెడ్డి,జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్,జిల్లా నాయకులు శ్రీనివాసరావు,నగర అధ్యక్ష కార్యదర్శులు సాకే తిరుపాల్,ప్రసాద్ రెడ్డి,కోశాధికారి రామిరెడ్డి,నగర నాయకులు ముత్యాలు,లక్ష్మీనారాయణ,ప్రసాద్ పాఠశాల ఉపాధ్యాయులు వీర నాగప్ప, అంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## అగళిలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం

**అగళి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ నెల థీమ్ క్లీన్ ఎయిర్ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వెలుగు కార్యాలయం ముందు మొక్కలు నాటారు.ఇందులో



భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే మండల కేంద్రంలో సైకిల్ ర్యాలీ నిర్వహించి వాహనాల వినియోగాన్ని తగ్గించి సైకిల్ వాడకాన్ని మరియు ప్రజారవాణ వ్యవస్థను విరివిగా ఉపయోగించుకోవాలని తద్వారా వాయు కాలుష్యాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. జడ్పిటిసి ఉమేష్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసిల్దార్ సుబ్బారావు,డిప్యూటీ ఎంపీడీవో పద్మ, గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కెంచు యాదవ్ , శివరాములు ,మండల కన్వీనర్ తిప్పేస్వామి, పంచాయతీ కార్యదర్శి రంగనాథ్ , ఆర్.డబ్ల్యు. ఎస్.మండల రిసోర్స్ కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు, డిజిటల్ అసిస్టెంట్ ఆనందబాబు, సచివాలయ సిబ్బంది మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాణనంచా విక్రయదారులు నిబంధనలు పాటించాలి

**దుకాణాదారుల సమావేశంలో తహసీల్దార్ నాగరాజు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** దీపావళిని పురస్కరించుకుని బాణనంచా విక్రయానికి అనుమతులు పొందిన విక్రయదారులు తప్పని సరిగా నిబంధనలు పాటించాలని దుకాణాదారులను తహసీల్దార్ నాగరాజు ఆదేశించారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసుకున్న బాణనంచా దుకాణాలను ఆయన శనివారం సాయంత్రం పరిశీలించారు. అగ్నిమాపక నిబంధనల మేరకు దుకాణాదారులు షాపులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అంతకు ముందు తన చాంబర్ లో కూడా బాణసంచా విక్రయదారులతో ఆయన సమావేశం నిర్వహించి తగు, సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ మొత్తం 25 మంది బాణసంచా దుకాణాల ఏర్పాటు కు ధరఖాస్తులు చేసుకోగా ఆర్డీఓ ,డీఎస్పీ చర్చించి , ధరఖాస్తు లను పరిశీలించి 14 షాపులకు అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. దుకాణాదారులు నిబంధనలు అతిక్రమిస్తే షాపులు సీజ్ చేయడంతో పాటు, వెంటనే ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. 2024 నవంబర్ నెలలో కూటమి ప్రభుత్వం జీఓ జారీ చేసిన దరిమిలా బాణనంచా దుకాణాల ఏర్పాటుకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకరన్న మీడియాతో తెలిపారు. మమ్మల్ని సంప్రదించకుండా ఏర్పాటు చేసిన బాణనంచా దుకాణాదారులపై పోలీసులకు పిర్యాదు చేయనున్నట్లు ఆయన విక్రయదారులను హెచ్చరించారు. దీంతో దుకాణాదారులు ప్రధానోపాధ్యాయుడితో వాగ్వివాదానికి దిగారు. ఎమ్మెల్యే చెప్పినా, ఆర్టీఓ చెప్పినా వినరా? అన్ని రకాలుగా రైట్ రాయల్ గా ఉన్న మమ్మల్ని అడ్డగిస్తారా? అంటూ షాపు నిర్వాహకులే ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే మైదానంలో మోడల్ స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉందని, మూడు విద్యాసంస్థల్లో కలిసి 2,658 మంది విద్యార్థులు ఉండగా, మోడల్ స్కూల్ పక్కనే బాలికల హాస్టల్ కూడా ఉందని వారు గుర్తు చేశారు. పక్కనే రైల్వే లైను ఉందన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళ పుర ప్రజలు వాకింగ్ చేయడం, ప్రశాంత కోసం సేదదీరడం చేస్తారని తెలిపారు. ఇలాంటి చోట షాపులు పెట్టడానికి ఆర్డీఓ కూడా ఎలా అనుమతులు ఇస్తారని వారు ప్రశ్నించారు.



## ప్రత్యేక పూజలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : శనివారం మండలం లోని పాలపాటి దిన్నే శ్రీ ఆంజనేయస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి ఆలయ శుద్ధి స్వామివారికి ప్రత్యేక అలంకరణ, అర్చనలు, అభిషే కాలు, ఆకు పూజ, పండితుల మంత్రాల ఉచ్చరణ, ధూప దీప నైవేద్యాల సమర్పణ అనంతరం భక్తాదు లకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. వివిధ రాష్ట్రాల నుండి భక్తాదులు విచ్చేసి మొక్కుబడులు చెల్లించి స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకు న్నారు. ఆలయ అభివృద్ధి ,అన్నదానం కొరకు దాతలు విరాళాలు అందజే శారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణాలు మారు మోగాయి.

# మొక్కలు నాటుదాం..
# పర్యావరణాన్ని కాపాడుకుందాం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ మొక్క లు నాటి పర్యావర ణాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షిం చాలని ఇనగలూరు పంచాయతీ కార్యదర్శి రఫీ అన్నారు. శనివా రం స్థానిక సచివాల య ఆవరణంలో సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కోటి మొక్కలు నాటే క్రమంలో భాగం గా అందరూ మొక్కలు నాటి వాటికి నీరు పోసి సంరక్షించుకోవలసిన బాధ్యత ఉందన్నారు. మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణం పరిశుభ్రంగా ఉండి ఆహ్లాదకరమైన వాతా వరణంతో ఆరోగ్యాన్ని వస్తుందన్నారు. మొక్కలు నాటుదాం,, పర్యావరణాన్ని కాపాడుదాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో.మహేష్ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నిరంజన్, సర్వేయర్ హారతి, డిజిటల్ అసిస్టెంట్ ప్రేమ నాథ్, ఇంజ నీరింగ్, ప్రత్యూష, అనిమల్ హస్బెండరీ, మమత, రమణ, పోలీసు, చందన, ఉన్నారు.

# తుమ్మలకొండలో ఉపవాస దీక్షలు

అమడగూరు, మేజర్ న్యూస్: మండలం లోని తుమ్మల గ్రామం కొత్తపేట సమీపంలోని తుమ్మల కొండ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు శనివారం ఉపవాస దీక్షలతో వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనంతో కృతార్థులయ్యారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ ఈ ప్రాంతంలోని అనేకమంది భక్తులు తిరుమలకు వెళ్లలేని పరిస్థితుల్లో తుమ్మల కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించి తమ కోరికలు తీర్చించుకుంటున్నారు. ముఖ్యంగా కల్యాణయోగం, సంతానయోగం కోసం స్వామి వారిని దర్శించుకుని మొక్కు చెల్లిస్తే కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం ఉంది. కుటుంబ సమేతంగా భక్తులు వచ్చి తలనీలాలు సమర్పించడం ఇక్కడి ప్రత్యేకత" అని తెలిపారు. అన్నప్రసాద వితరణను గువ్వల క్రిష్టప్ప బిల్డర్ కొత్తపేట వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేశారు. స్వామివారి కృప ఫలి తంగా ఇది సాధ్యమైందని కృతజ్ఞతా భావంతో అన్నప్రసాదం నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో ఆలయ కమిటీ సభ్యులు గోపిశెట్టి శ్రీనివాసులు, మహేశ్వర్ రెడ్డి, రామచంద్ర, సరళమ్మ, అరుణ్, అనంత, ఆదిమూర్తి, రామ్మోహన, ఈశ్వరయ్య, పూజారి రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాళసముద్రంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం



కదిరి రూరల్ , మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కదిరి ఎంపీడీఓ పోలప్ప స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో మండలంలోని కాల సముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని గర్బేజ్ హీప్స్, బుష్ క్లియర్, డ్రైనేజీ కాలువను, వాటర్ స్టేజి నేటెడ్ ను లేకుండా. అక్కడ నిల్వ ఉన్న చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వెంటనే తొలగింపజేయాలను పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. తొలగింపజేయాలన్నారు. వారానికి ఒకసారి డ్రైనేజీ కాలువలు క్లీన్ చేయించాలని, 15 రోజులకు ఒకసారి వాటర్ ట్యాంక్ లను క్లీనింగ్ చేయించాలన్నారు. ప్రతి రోజు తడి- పొడి చెత్త సేకరణ జరగాలని, క్లోరినేషన్ ప్రక్రియ కూడా నిత్యం జరగాలని అద్దేశించారు. ప్లాస్టిక్ నివారణకు కు అంగడి యజమానులకు తక్షణమే నోటీసులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలోఎంపీడీఓ పంచాయతీ కార్యదర్శి , గ్రీన్ అంబాసిడర్ లు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమం



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలం కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్వర్ణాం ధ్ర స్వచంధ్ర కార్యక్రమాన్ని మండల వ్యాప్తంగా చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ టీచర్లు, విద్యార్థులతో కలిసి మండల కేంద్రంలోని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి, ఆపై ప్రతిజ్ఞ చేశారు. అమడగూరులో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅ తిథులుగా విచ్చేసి నటువంటి మండల అభివృద్ధి అధికారి మునెప్ప,మండల విద్యాధికారి ఎస్. జిలాని భాష, ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి లు స్వచ్ఛ మైన గాలి ఆవశ్య కతపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిలో మొక్కలు నాటిన ఆర్డీవో

కదిరి రూరల్, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని గట్ల వద్దనున్నటిడ్కో గృహాల సముదాయం వద్దనున్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని చుట్టూ కంచె వేశారు. దీంతో శనివారం కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ , తాసిల్దార్ మురళీకృష్ణ, ఎంపీడీవో పోలప్ప, పట్టణ సీఐ డి. వి నారాయణరెడ్డి, ఎస్సై సుమతి ఆక్రమణకు గురైన స్థలం చుట్టూ ఏర్పాటుచేసిన కంచెను జెసిబి తో తొలగింప చేశారు. ఆపై ఆర్డిఓ ఆధ్వర్యంలో ఆ స్థలంలో అధికారులు మొక్కలు నాటడం జరిగింది. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురి కాకుండా మొక్కలు నాటుతున్నట్లు ఆర్డీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఆముదం పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలో ఆతియా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ రైతులు ఖరీఫ్ సీజన్లో ఆముదం పంట సాగు చేయడం జరిగింది. అనంత పురం జిల్లా రేకులకుంట శాస్త్రవేత్త రాధాకుమారి, డాక్టర్ విజయ్ శంకర్ బాబు తనిఖీ చేశారు. కృష్ణ మూర్తి సాగుచేసిన ఆముదం పంట సంతృప్తిగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. మొక్కకు మొక్కుకు మధ్య దూరం కొంచెం ఎక్కువగా పెట్టుకొని ఉంటే దిగుబడి పెరిగేదని, మొక్కలు దగ్గరగా ఉండటం వలన దిగుబడి తగ్గు తుందనీ శాస్త్ర వేత్తలు తెలియ జేశారు. ఆ రైతుకు పంటకు అవసరమైన ఎరువులు పురుగు మందులు ఉచితంగా అందజేశారు. ఈ విధంగా ఆముదం సాగు చేసుకోవడం వలన మంచి లాభాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో సీఈవో వెంకటేష్, సిసిఓ బాలకృష్ణారెడ్డి, ఎం సి ఓ శ్రీనివాసులు, నాగరాజు, వి సి ఓ నీలకంఠేశ్వర తదితరులు పాల్గొన్నారు.




జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో

## విద్యార్థులకు చెకుముకి పరీక్షలు



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక ప్రశ్నపత్రాల ఆవిష్కరణ, చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలు నిర్వహించారు.విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడానికి జన విజ్ఞాన వేదిక వారు పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా చెకుముకి పరీక్షల ప్రశ్న పత్రా లను స్థానిక ప్రధానో పాధ్యాయులు వై. రమణారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు బి.నరసారెడ్డి, పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది విడుదల చేశారు. పాఠశాల స్థాయిలో జరిగిన పరీక్షల్లో పదవ తరగతికి చెందిన డి.యశ్వంత్ రాయల్, 9వ తరగతికి చెందిన జె. సుధీర్ రెడ్డి 8వ తరగతి చెందిన డి.గౌరీ ప్రసన్న ప్రథమ స్థానంలో నిలిచి నవంబర్ 1న జరిగే మండల స్థాయి పరీక్షలకు ఎంపిక య్యారని ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# సూపర్ జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని 20వ వార్డు లో ఉన్న 90, 92 బూతుల పరిధిలో క్లస్టర్ ఇంచార్జ్, మాజీ కౌన్సిలర్ సాలంకి హనుమంతరావు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేద మధ్యత రగతి ప్రజల సంక్షేమం కోసం నాలుగు స్లాబుల్ గా ఉన్న జీఎస్టీని రెండు స్లాబులకు కుదిం చడం జరిగిందన్నారు. తద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువులు ఇతర వస్తువులు కొనుగోలు ధరలు తగ్గయని తద్వారా ప్రజలకు లాభం చేకూర్చడం జరిగిందన్నారు. ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ల ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, కరు ణాకర్, భాష ,కిరణ్, రంగయ్య, తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# ప్రయాణికుడి ల్యాప్ టాప్‌ను అందజేసిన డ్రైవర్



కదిరి, మేజర్ న్యూస్ : ఈనెల 16న బెంగళూరు నుంచి కదిరి కి ప్రయాణించిన ములకలచెరువు కు చెందిన లిఖిత్ ( సాఫ్ట్ వేర్ ఉద్యోగి) తన ల్యాప్ టాప్, 10 జతల బట్టలను బస్సులో మరిచిపోయి దిగి వెళ్ళిపోయాడు. ఈ విషయాన్ని గమనించి డ్రైవర్ డి. లక్ష్మీనారాయణ ఆ బ్యాగ్ ను భద్రపరచి డిపో లో అందజేసి అందించారు. తన బ్యాగ్ ను పోగొట్టుకున్న లిఖిత్ డిపో అధికారుల ను సంప్రదించగా శనివారం కదిరి డిపో అసిస్టెంట్ డిపో క్లర్క్ సలీం బిగ్, డిపో కార్యదర్శి బైరిశెట్టి, సెక్యూరిటీ సమక్షంలో ల్యాప్ టాప్ ను, 10 జతల బట్టలు లిఖిత్ కు అందజేశారు. విలువైన వస్తువులు తిరిగి పొందినందుకు లిఖిత్ డ్రైవర్ లక్ష్మీ నారాయణ కు ధన్యవాదాలు తెలిపారు. డ్రైవర్ లక్ష్మీనారాయణ నిజాయితీ ని డిపో మేనేజర్ బి.మైనోద్దీన్, నాయకులు ఎన్.వి.రమణ, అశ్వర్థమయ్య తదితరులు అభినందనలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన పరిటాల సునీత

**వాల్మీకి జ్యోతుల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**
**పోలేపల్లి చెరువు, పంట పొలాలను పరిశీలించిన సునీత**



**రామగిరి. మేజర్ న్యూస్** మండలం పోలేపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. రామగిరి మండలం పర్యటనలో భాగంగా ఆమె ముందుగా పోలేపల్లి గ్రామానికి వెళ్లారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. చిన్నారులకు అందిస్తోన్న ఆహారం, సదుపాయాల గురించి ఆరా తీశారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు ఉండకూడదన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన వాల్మీకి మహర్షి జ్యోతుల ఉత్సవంలో పాల్గొన్నారు. మహిళలతో కలిసి జ్యోతుల ప్రదర్శనలో పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసే ఘనంగా నివాళు లర్పించారు. వాల్మీకి మహర్షి కేవలం ఒక కులానికి చెందిన వారు కాదని.. ఆయన సమాజానికి ఒక దిక్సూచి లాంటి వారన్నారు. వాల్మీకి బోయలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు. ఆ తర్వాత పోలేపల్లి గ్రామానికి చెందిన పోతుల కిష్టప్ప అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లారు. ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకొని పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అన్ని రకాల వైద్య సేవలు అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం పోలేపల్లి గ్రామ సమీపంలోని పంట పొలాలను, హంద్రీనీవా జలాలతో నిండిన పోలేపల్లి సాగునీటి చెరువును పరిశీలించారు. ప్రస్తుతం గ్రామంలో ఏ పంటలు సాగు చేస్తున్నారు.... వాటి పరిస్థితి ఏంటి అన్నది ఆరా తీశారు. హంద్రీ – నీవా కాలువ ద్వారా వీలున్న అన్ని చెరువులకు నీరు అంది స్తున్నామని.. అయితే నీటిని మాత్రం ఎవరూ వృథా చేయవద్దన్నారు. రామగిరి మండలంలో మరిన్ని చెరువులకు రానున్న రోజుల్లో హంద్రీనీవా నీటిని అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

# వయోజనులను అక్షరాసులుగా తీర్చిదిద్దడమే వాలంటీర్ల లక్ష్యం

**ఎంఈఓ రాజేశ్వరి దేవి**




**ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్** వయోజనులందరినీ అక్షరాసులుగా తీర్చిదిద్దడమే వాలంటీర్ల లక్ష్యమని మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరి దేవి పేర్కొన్నారు. శనివారం మండలంలోని దుర్గాభవాని మండల మహిళా సమాఖ్య భవనంలో "ఉల్లాస్ – అక్షర ఆంధ్ర" కార్యక్రమం లో వాలంటీర్ టీచర్స్ కు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.. అక్షర కేంద్రాల నిర్వహణ, వయోజనులకు బోధించే విధానం గురించి వాలంటీర్ లకు వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ శిక్షణ ఇచ్చారు మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరీ దేవి మాట్లాడుతూ చదువుకున్న యువత సేవాభావంతో వాలంటీర్ లుగా ముందుకువచ్చి ధర్మవరం మండలంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషిచేయాలని కోరడమైనది. ఏ పీ ఎం రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ వెలుగు అనిమేటర్ లు, తమ పరిధిలో వాలంటీర్ ల సహకారంతో మండలం లోని వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్ది ధర్మవరం మండలాన్ని అక్షరాస్యతలో అగ్రభాగాన నిలపాలని కోరడమైనది. అనంతరం అక్షర ఆంధ్ర వాచకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఇఓ రాజేశ్వరీదేవి,వయోజన విద్య పర్యవేక్షకులు వెంకటరమణ, ఏపీఎం రఘునాథ్ రెడ్డి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, సీ సీ లు, అకౌంటెంట్ లు, అనిమేటర్ లు, అక్షర ఆంధ్ర వాలంటీర్ లు పాల్గొన్నారు.

# పిల్లలతో బాధ్యతగా ఉండండి..

**ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**
**పేరూరు గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు తీసుకున్న రమేష్ శెట్టి...**



రామగిరి మేజర్ న్యూస్: బడుగు బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేయబడిన మహాత్మ జ్యోతిరావు పూలే పేరూరు గురుకుల పాఠశాల నూతన ప్రిన్సిపాల్ గా రమేష్ శెట్టి శనివారం బాధ్యతలు తీసుకున్నారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రిన్సిపాల్ రమేష్ శెట్టి శనివారం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ప్రిన్సిపాల్ కు అభినందనలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి, పురోగతులను గూర్చి నూతన ప్రిన్సిపాల్ తో చర్చించారు. విద్యార్థులతో బాధ్యతతో మెలగండి అని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పవన్ కుమార్ రెడ్డి, వెంకటేశులు, నూతన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పులేరులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**గోరంట్ల, మేజర్ న్యూస్** : గోరంట్ల మండలంలోని పులేరు గ్రామ పంచాయతీలో స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ డిపిఓ సమత హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులచే సైకిల్ ర్యాలీ నిర్వహించి స్వచంద్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమం గురించి గ్రామ ప్రజలకు తెలియజేసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఆవరణములో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, హస్తకళల డైరెక్టర్ సోమశేఖర్, మాజీ సర్పంచ్ నరేష్, బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, నిమ్మల శ్రీధర్, జయరాములు, శ్రీనివాసులు,మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, స్థానిక నాయకులు మర్రెడ్డిపల్లి నరసింహులు, కొత్త బోయినపల్లి వెంకట రామప్ప, డీలర్ గంగాధర్, డిష్ శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి మరియు కూటమి నాయకులందరూ డివైఈవో పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాల్తూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర ఆరోగ్యాంధ్ర



**విడపనకల్, మేజర్ న్యూస్** : మండలంలో ని పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర ఆరోగ్యాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛమైన గాలి అన్న అంశంపై హెల్త్ సూపర్వైజర్లు సుధాకర్, యశోదమ్మ ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి అందాలంటే పచ్చదనాన్ని పెంపొందించాలని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే చెట్లు వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాయని చెప్పారు. కలుషిత వాతావరణం నిర్మూలించేందుకు గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ రామాంజనమ్మ, స్టాఫ్ నర్స్ కల్పన, హెల్త్ అసిస్టెంట్ ఎం నాగరాజు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది విజయ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి భరోసాగా ఈ ప్రభుత్వం ఉంది

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** ప్రజల ఆరోగ్యానికి ఈ ప్రభుత్వం భరోసాగా ఉందని... కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆదుకునేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. అనంతపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 25 మంది లబ్ధిదారులకు 22 లక్షల 41 వేల రూపాయల చెక్కులను ఆయన అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గానికి సంబంధించి చాలా మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నట్లు చెప్పారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శ్రీరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్ళపల్లి షరీఫ్, పట్టణ అధ్యక్షుడు పరిశె సుధాకర్, భీమనేని ప్రసాద్ నాయుడు, గొట్లూరు శ్రీనివాసులు, పోతుకుంట రవి, పాల్గొన్నారు

# వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత. ఆర్డీవో



**ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్** వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్డిఓ మహేష్ తెలిపారు. మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామంలో ఎంపిడిఓ మనోహర్ ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ0 నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వాయు కాలుష్య కారణాలు, దాని పరిష్కార మార్గాలు, వాతావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఉపయోగ గురించి కూడా అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వెంకటేష్ నాయుడు, తిరువీధుల సుధాకర్, మోపురి రామ్మోహన్ గుత్తా సూర్యనారాయణ ఏపీఓ సుధాకర, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు చలపతికి ఘన సన్మానం



**రొద్దం, మేజర్ న్యూస్** : మండ లంలోని గోనిమేకలపల్లి గ్రామానికి చెందిన జయరామప్ప తిప్పమ్మ కుమా రుడు అయిన చలపతి పరిగి మండల పరిధిలోని శీగిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో ఉపాద్యాయునిగా పని చేస్తూ ఇటీవల సత్యసాయి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును పొందారు. వారికి నేడు శీగిపల్లి పాఠశాలలో మండల విద్యాశాఖాదికారులు లక్ష్మీదేవి మరియు శేషాచలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఘన సన్మానం చేశారు. అనంతరం, మండల పరిధిలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ప్రజలు, అధికారులు చలపతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, క్రాంతి భాష, మనోజ్ ఆరాధ్య, జ్యోతిర్మయి, వనజ, లక్ష్మీనరసప్ప, రామమూర్తి, కృపాసత్య రాజు, బాబా ఫక్రుద్దీన్, బుక్కపట్నం డైట్ కళాశాల ఆచార్యులు ఆదర్శ్, ప్రభాకర్, యూటీఫ్, ఏపిటిఎఫ్, సంఘాల నాయకులు, సత్యవతి, వెంకటేష్, రవిశేఖర్, మహన్తేశ్, మరియు ఉపాధ్యాయులు, సుదాకరరెడ్డి, కె.గోపాల్, ఏ గోపాల్ విశ్వనాథ్, నాగరాజు, ప్రదీప్, సోమశేఖర్, మరియు ఇతర పాఠశాలలు ఉపాధ్యాయులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు...



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం లోని పోలేపల్లి గ్రామంలో ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. నీ జయంతి వేడుకలకు రామగిరి తహసిల్దార్ రవికుమార్, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, యువ నాయకుడు మారుతి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహర్షి విగ్రహానికి పూలమాల వేశారు. వారు మాట్లాడుతూ ప్రపంచానికి రామాయణం లాంటి గ్రంథాలను అందించిన గొప్ప మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి అని వారు తెలిపారు..

# అంతర్జాతీయ క్రీడల్లో సత్తా చాటిన ధర్మవరం బాలికలు

- సింగపూర్ లోని ఫ్లోర్బాల్ టోర్నమెంట్ కి పలువురు ఎంపిక
- అభినందించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ రూ.5 లక్షల ఆర్థిక సహాయం
- మహిళా శక్తి, యువ శక్తి కలిసినప్పుడు భారత్ విజయం ఖాయం మంత్రి సత్యకుమార్ యాదవ్



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదు అనే స్ఫూర్తితో ధర్మవరం పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. తక్కువ సౌకర్యాల మధ్య కష్టపడి సాధన చేసి, నవంబర్‌లో సింగపూర్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లోర్బాల్ పోటీలకు భారత జట్టులో 10 మంది విద్యార్థినులు ఎంపిక కావడం ధర్మవరం ప్రజలకు గర్వకారణంగా మారింది. బీఎస్ఆర్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ పీఈటీ కనుముక్కల లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ దేవి ప్రకాష్, ఈ విషయాన్ని మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ని కలిసి వివరించారు. అనంతరం హరీష్ బాబు ఈ విశేషాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి తెలియజేశారు. మంత్రి వెంటనే వీడియో కాల్ ద్వారా విద్యార్థినులతో మాట్లాడి వారిని అభినందించారు. విద్యార్థినుల క్రీడా పట్ల చూపిన ఆసక్తి, కృషి, పట్టుదలపై ప్రశంసలు కురిపించారు. అంతేకాకుండా వారి ప్రయాణ ఖర్చుల కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ %-% మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం, నేను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాం. మీరు నన్ను ఆశీర్వదించి ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యునిగా, మంత్రిగా చేసినందుకు కృతజ్ఞతలు. ఇప్పుడు మీ పిల్లలు ప్రపంచస్థాయిలో జెండా ఎగరేయబోతున్నారు ౹ ఇది మనందరి గర్వకారణం అన్నారు. %-% మహిళా శక్తి %-% యువ శక్తి కలిసినప్పుడు భారత్ విజయాన్ని సాధించకుండా ఉండలేదు. ఈ బాలికలు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ వేదికలపై భారత్ తరపున మెరిసేలా ఆశిస్తున్నానని పేర్కొన్నారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ %-% ధర్మవరం బాలికలు తమ ప్రతిభతో పట్టణం పేరు గర్వంగా నిలిపారు. సత్యకుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో యువతకు, విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహం ఎల్లప్పుడూ లభిస్తూనే ఉంటుంది. తదనంతరం ఎంపికైన 10 మంది విద్యార్థినులను హరీష్ బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.డి లక్ష్మీనారాయణ, ఇంచార్జ్ హెడ్మాస్టర్ దేవి ప్రకాష్, విద్యార్థినిల తల్లిదండ్రులు, మంత్రి కార్యాలయ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్:** పచ్చని చెట్లను పెంచినట్లయితే మంచి ఆరోగ్యం లభిస్తుందని హన్ డిప్యూటీ ఎంపీడీవో మాధవరెడ్డి, ఎన్పికుంట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి తెలిపారు. మూడవ శనివారం ఎన్ పి కుంటలో స్వచ్ఛభారత్ కార్యక్రమం పై ఉన్నత పాఠశాల నుంచి విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, స్థానిక బస్టాండ్ లో మానవ హారం ఏర్పాటు చేసి స్వచ్ఛ్ఆంధ్ర, స్వర్ణాం ధ్ర, చేపట్టబోయే కార్యక్రమం పై అధికారులు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చెట్లు పెంచి స్వచ్ఛమైన గాలి తీసుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. కాలుష్యం దూరం చేసి సోలార్ విద్యుత్ వాడుకోవాలన్నారు. చెత్త వల్ల, కాలుష్యం వల్ల జరిగే అనార్థాలపై తెలియజేశారు. పరిశుభ్రతలు పాటించి నప్పుడే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కార్యక్ర మంలో ఏవో లోకేశ్వర్ రెడ్డి వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల ప్రధాన డిమాండ్లు నెరవేరకుండా సమ్మె విరమణ శోచనీయం

### సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్. నరసింహులు

**కదిరి, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్థలోని ఉద్యోగుల ప్రధాన డిమాండ్లుగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్ల రెగ్యులర్, గ్రేడ్- 2 సమస్యలు పాత పెన్షన్ వర్తింపజే యాల ని మేము లేనిపక్షంలో సమ్మె చేస్తామని సోదర జేఏసీ సమ్మెకు పిలిపునిచ్చింది. ఇదే అంశాల మీద అప్ప టికే జిల్లాలలో డిస్కముల వద్ద, గత నెలలో విద్యుత్ సౌదా వద్ద ధర్నా కూడా నిర్వహించడం జరిగింది. జేఏసీ కూడా ఇదే ప్రధాన డిమాండ్లుగా సమ్మెకు పిలుపునివ్వడంతో స్ట్రగుల్ కమిటీగా మేముసిద్ధమయ్యా.ము. అవి నెరవేర కుండా మధ్యలో జేఏసీ విరమించు కోవడం శోచనీయం.కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల 200 కోట్ల రూపాయలు సంస్థకు మిగులు తుంది.పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించవ చ్చు.పక్కనున్న రాష్ట్రం తెలంగాణలో చెల్లిస్తున్నారు. వారికి అడ్డురాని చట్టాలు ఇబ్బందులు ఆంధ్ర రాష్ట్రానికి ఎందుకు అడ్డొస్తాయా, గ్రేడ్ .2 సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యేంత వరకు,1.2.99 తర్వాత ఎన్నికైన ఎమ్మెల్యేలకు, ఎంపీ లకు కూడా రెండు మూడు పెన్షన్లు ఇస్తున్నారు. వారికి అడ్డురాని చట్టాలు మరి ప్రాణాలకు తెగించి పని చేస్తున్న మా విద్యుత్ కార్మిక ఉద్యోగులకు అడ్డువస్తాయా కావున యాజమాన్యం, ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగులందరికీ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలి. అలాగే విద్యుత్ సంస్థను ప్రైవేటీకరణ వైపు తీసుకువెళ్లే విధా నాలకు వ్యతిరేకంగా సదస్సులు నిర్వహిం చుకుని ప్రధాన డిమాండ్స్ నెరవేరే వరకు దశల వారి ఆందోళనలకు సిద్ధమవుతామన్నారు.

## ఆలూరుకోన రంగనాథ స్వామి క్షేత్రంలో విశేష పూజలు

### ప్రత్యేక పుష్పాలంకరణలో కోన వీరభయాంజనేయ స్వామి



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలంలోని ఆలూరుకోనలో వెలిసిన శ్రీ రంగనాథస్వామికి శనివారం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం ఆకుపూజతో ప్రత్యేకంగా అలంకరించి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శేష తల్ప రంగనాథ స్వామి వారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.శ్రీ రంగనాథ స్వామి గోవిందా గోవిందా అంటూ భక్తుల నామస్మరణతో ఆలూరు కోన రంగనాథ స్వామి దేవాలయ ప్రాంగణం మారుమోగిపోయింది. అలాగే కోన వీర అభయాంజనేయ స్వామి కి అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి వారికి ఆకు పూజ,ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు.

## తెదేపా కార్యకర్త మృతుడికి కాలవ ఆదేశాలతో కాదలూరు మోహన్‌రెడ్డి ఆర్థికసాయం

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** ఓ తెదేపా కార్యకర్త మృతి ఆ కుటుంబాన్ని విషాదఛాయలో మునిగిపోయింది... వివరాల్లోకి వెళితే డి.హీరేహాళ్ మండలంలోని హెుస గుడ్డం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త రామయ్య గారి హనుమంతు అనారోగ్యంతో మృతి చెందారు. రాయదుర్గం . ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సమాచారాన్ని అందుకున్న పార్టీ మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి మృతుడికి పూలమాలవేసి, తన వంతు సహాయ సహకారంగా రూ. 10000 వేలు మట్టి ఖర్చులకు కుటుంబ సభ్యులు అందించారు... అనంతరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని మృతుడి కుటుంబానికి భరోసనిచ్చారు... గ్రామ కమిటీ అధ్యక్షుడు వన్నూరు స్వామి తన వంతు సహకారం గా 6000 వేలు రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు.. తెదేపా కార్యకర్తలు రాజు, చిక్కనయ్య, చంద్ర డీలర్ బసవ పాల్గొన్నారు.





## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న

**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నెలలో ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర ఈ కార్యక్రమంలో నిర్వహించారు. గుమ్మగట్ట మండలం కలగోడు గ్రామంలో క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న , మరియు సబ్ డివిజనల్ కోపరేటివ్ ఆఫీసర్ మల్ల రాయుడు ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా వారు మాట్లాడుతూ రోజువారి అవసరాల కోస ప్లాస్టిక్ కవర్లు పూర్తిగా నిషేధించాలన్నారు పరిశు భ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని . చెత్త కనిపిస్తే డస్ట్ బిన్ లో వెయ్యాలని తెలిపారు. ప్రజలందరూ భాగ్యశ్రమం కావాలని మండల గ్రామస్థాయి వరకు నిర్వహించే కార్యక్రమం ద్వారా ప్రజల్లో కొంత అవగాహన కలుగుతుందన్నారు ఈ విషయంలో ప్రజాభాగ్యస్వము ఎంతో అవసరం ఎలక్ట్రానిక్ ప్లాస్టిక్ వ్యర్థాలను వాడరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో , రాయదుర్గం సొసైటీ సెక్రెటరీ శ్రీనివాసులు కలుగోడు సొసైటీ చైర్మెన్ ఎన్ మ్మప్ప, మరియు నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఆకతాయిలకు అక్రమ, బారు వడ్డీ,చక్రవడ్డీదారుల పై సింహ స్వప్నం లాగా మారిన, రెండో పట్టణ సిఐ శ్రీకాంత్

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలో ఎన్నో సంవత్సరాలుగా కాలమనీ, నేరగాళ్లు, అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను పేల్చి పిప్పి, చేస్తున్నారు వీరి పాలిట సింహ స్వప్నం లా, మారుతున్నారు రెండో పట్టణ సిఐ శ్రీకాంత్ యాదవ్. కొన్ని నెలల క్రితం ఆయన ఇన్చార్జిగా ఉన్న సమయంలో, వన్ టౌన్ పరిధిలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని బాధితులకు భరోసా ఇచ్చారు అంతేకాకుండా వారి ని పిలిచి, అక్రమ వడ్డీదారులపై కేసులు నమోదు చేశారు. బాధితులకు భరోసా ఇచ్చారు ఇంకోసారి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎక్కువ వడ్డీలు కి అప్పులు తీసుకొని నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అనవసరంగా వడ్డీలకి తీసుకోకుండా చూసుకోవాలని వారికి హితవు తెలిపారు.తాజాగా రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వారం రోజుల క్రితం వైన్ షాప్ వద్ద అమ్మాయిని ఏడిపించిన, జులాయి వెధవలను, రెండు రోజుల క్రితం ఏడిపించిన ఇద్దరు జులాయి వెధవలను ప్రత్యేకమైన కౌన్సిలింగ్ ఇచ్చి ఇంకోసారి ఇలా చేయకుండా ఘటన చర్యలు తప్పవని ఆదేశాలు జారీ చేస్తూ 14 రోజుల రిమాండ్ తరలించారు ఎవరైనా ఆకతాయిలు ఓవరాక్షన్ చేస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ శ్రీకాంత్ హెచ్చరించారు నగరంలో అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడకుండా ఉండాలని ప్రత్యేకంగా తెలియజేశారు.

## కారుణ్య నియామకాలు వెంటనే చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల విజ్ఞప్తి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఏళ్ల తరబడి పెండింగ్లో ఉన్న పరిధిలో కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ కు శనివారం ఆయన కార్యాలయంలో ఎస్సీ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో చాలామంది పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో ఉన్నప్పుడే మరణించడంతో, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని కలెక్టర్ కు వివరించారు. పిల్లల విద్య, కుటుంబ ఖర్చులు, వైద్యచికిత్స, ఆహారం, వసతి తదితర సౌకర్యాలు పొందడం కష్టమవుతోందన్నారు. పనిచేస్తున్న ప్రతి కార్మికుడు , అడిషనల్ వర్కర్ ప్రస్తుతం అధికారిక గుర్తింపు కార్డులు లేకుండా పనిచేస్తున్నారన్నారు. దీనివల్ల వారు చేసే పని సరైన గుర్తింపు పొందలేదని, అవార్డులు, ప్రయోజనాలు లేదా ఇతర అధికారిక హక్కులు పొందడంలో సమస్యలు ఏర్పడుతున్నాయని, ప్రతి కార్మికుడికి ఐడెంటిటీ కార్డులు వెంటనే ఇవ్వాలని కోరారు. అడిషనల్ వర్కర్స్‌కు ఈపీఎఫ్, ఈ ఎస్ ఐ సి ప్రయోజనాలు అందించకపోవడం, వారిలో అనేకరు వృద్ధులు, వివాహిత కుటుంబ సభ్యులు, పిల్లలతో ఉన్నారని, ఫౌండేషనల్ లాభాలు మున్సిపల్ ఉద్యోగులకు అందే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డా సి తిరుపాలు,ఎస్ వెంకట నరసయ్య పాల్గొన్నారు.



# చోరీ కేసులను ఛేదించిన పోలీసులు..

**నిందితుల నుంచి బంగారం, అల్యూమినియం స్వాధీనం..**

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** -శ్రీ సత్య సాయి జిల్లాలో ని వివిధ ప్రాంతాలలో చోరీలకు పాల్పడుతున్న నిందితులపై పోలీసులు ఉక్కు పాదం మోపారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో గృహాలలో చోరీలకు పాల్పడిన వారితో పాటు రైతుల పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్లు పగలగొట్టి అల్యూమినియం చోరిచేసిన వారిని, దేవాలయాలలో చోరీలకు పాల్పడిన వారిని అరెస్టు చేసినట్టు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చోరీలకు పాల్పడిన పది మందితో పాటు, చోరీలకు గురైన వస్తువులను కొనుగోలు చేసిన వారిని సైతం అరెస్టు చేసినట్టు తెలిపారు. పుట్టపర్తి మండలంలోని బ్రాహ్మణపల్లి తండాకు చెందిన మెగావత్ మనోహర్ నాయక్ ఇంటిలో చోరీకి పాల్పడిన నరసింహమూర్తి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతడి నుంచి బంగారు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.వీరి నుంచి దాదాపు 5 లక్షల రూపాయలు విలువగల 657 కేజీల అల్యూమినియం వైర్లను, 1.16 లక్షల నగదు తో పాటు నాలుగు తాళిబొట్లు, 4 అమ్మవారి విగ్రహాల వెండి ముఖాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మరో ముగ్గురు ముద్దాయిలు పరారీలో ఉన్నారన్నారు.. సమావేశంలో పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తో పాటు కదిరి డిఎస్పి శివ నారాయణస్వామి, ఎస్బిసిఐ వెంకటేశ్వర్లు, నల్లమాడ, పుట్టపర్తి సిఐలు నరేంద్ర రెడ్డి, శివాంజనేయులు, సిసిఎస్ సిఐ సతీష్ కుమార్, ఒడిసి, నల్లమాడ, అమ్మడుగూరు ఎస్సైలు మల్లికార్జున్ రెడ్డి, సతీష్, ప్రదీప్ రాజ్ ఉన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఆమిద్యాల
# వీఆర్వో ఉల్లిగప్ప సస్పెన్షన్

**నేటి దినపత్రిక సూర్యకు స్పందన**

ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన జర్నలిస్టు నుంచి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన అదే గ్రామం ఆమిద్యాల వీఆర్వో టి ఉల్లిగప్పను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సస్పెండ్ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 14వ తేదీ నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించిన "జర్నలిస్టు నుంచి లంచం వసూలు... వీఆర్వో అవినీతి బట్టబయలు" అనే శీర్షికన వెలువడిన కథనానికి ఉరవకొండ తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా తీవ్రంగా స్పందించారు. ఓనర్ షిప్ సర్టిఫికెట్ ( పొలంలో డిపి ఏర్పాటు ) ధ్రువీకరణ కోసం వెల్లిన జర్నలిస్ట్ నుంచి లంచం తీసుకున్న అవినీతి ఉదంతం పై తహసిల్దార్ సమగ్ర విచారణ జరిపి, విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపారు. జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ వీఆర్వో అవినీతిపై తీవ్రంగా స్పందించారు. విచారణ నివేదిక ఆధారంగా జర్నలిస్టు నుంచి లంచం తీసుకున్న ఆమిద్యాల వీఆర్వో టి ఉల్లిగప్ప పై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.






**జర్నలిస్ట్ నుంచి లంచం తీసుకుంటున్న ఆమిద్యాల వీఆర్వో, 14వ తేదీ సూర్య దినపత్రికలో వెలువడిన అవినీతి కథనం(ఫైల్ పోటోలు)**

## మెడికల్ కళాశాలలో "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం



**అనంతపురం, మేజర్ న్యూస్,**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజున మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం లో భాగంగా మెడికల్ కళాశాలలో మొక్కలను నాటడం జరిగింది. అక్టోబర్ 2025 నెల థీమ్ "క్లీన్ ఎయిర్" ను పురస్కరించుకొని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ్ శ్రీ మాట్లాడుతూ ఇంధనం తో నడిచే వాహనాల వినియోగం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలేజ్ మరియు హాస్టల్ ఆవరణలో మొక్కలను నాటారు. అలాగే ఇప్పుడు నాటిన మొక్కల సంరక్షణను పర్యవేక్షించాల్సిందిగావైద్య విద్యార్థులను ఆదేశించారు.

వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ షారోన్ సోనియా మాట్లాడుతూ వైద్య విద్యార్థులను కళాశాలలో సైకిల్లను వాడమని అభ్యర్థించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి మధు మాట్లాడుతూ తులసి, రావి చెట్లు కాలుష్య నివారణలో ఉపయోగపడతాయి అని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ శంకర్ ప్రతి వైద్య విద్యార్థిని వారి యొక్క పుట్టినరోజున ఒక మొక్కను నాటవలసినదిగా కోరారు.

ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ సరళ, అనాటమీ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నరేంద్ర,ఎస్ పి ఎం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆది నటేష్, ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆశాలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత భవాని, డాక్టర్ సుమన గోపీచంద్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్, పీజీ వైద్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థిని దీపశ్రీకి రాష్ట్ర ప్రథమ బహుమతి





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఆర్ట్స్ కళాశాల బి.ఎ. పొలిటికల్ సైన్స్ విద్యార్థిని దీపశ్రీ సూపర్ సేవింగ్స్ సూపర్ జిఎస్టి పై జరిగిన వక్తృత్వ పోటీలో రాష్ట్ర ప్రథమ బహుమతిని గెలుచుకుంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో నిర్వహించారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా బహుమతిని అందజేశారు.వాణిజ్య శాస్త్ర, పొలిటికల్ సైన్స్ విభాగాల సిబ్బంది ఆమెకు ఈ విజయం వైపు మార్గనిర్దేశం, కీలక పాత్ర పోషించారు.ఈ సంతోషకరమైన సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సహదేవుడు, సిబ్బంది దీపశ్రీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిని కలవడం, ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకోవడం విద్యార్థికి, కళాశాలకి చిరస్మరణీయమైన, ప్రతిష్టాత్మకమైన క్షణం అని పేర్కొన్నారు. ఈ విజయం కళాశాల విద్యా నైపుణ్యం, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## టపాసుల విక్రయ ప్రాంతాన్ని, ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించిన ఎస్పీ



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పాయింట్లను పరిశీలించి ట్రాఫిక్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు జిల్లా ఎస్పీ జగదీష్నగరంలో పెరుగుతున్న జనాభా ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ, రెగ్యులేషన్ చర్యలను చేపట్టాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు.స్థానిక సప్తగిరి సర్కిల్ , సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్ , నడిమివంక, బళ్లారి బైపాస్ , తపోవనం సర్కిల్ , కళ్యాణదుర్గం బైపాస్ , రుద్రంపేట, రాంనగర్ , తదితర కూడళ్లను పరిశీలించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రజల అవసరాల దృష్ట్యా వాహనాల రద్దీ బాగా పెరిగిందని ...దానికి అనుగుణంగా పోలీసు చర్యలు చేపట్టాలని అన్నారు.ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, అధిక శబ్దాలు చేసే వాహనాల డ్రైవింగ్ పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు

వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ఇతరులకు ఇబ్బంది కలగకుండా వాహనాలు నడపాలని పార్కింగ్ చేసుకోవాలని కోరారు.జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్ లు వెళ్లారు

## పోతులకుంటలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం

**-పుట్టపర్తి డీఎస్పీ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై ప్రజలకు సూచనలు**

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు మండలంలోని పోతులకుంట గ్రామంలో శనివారం ప్రజలకు వివిధ సామాజిక అంశాలు, చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్టపర్తి డీఎస్పీ బి. విజయ్ కుమార్ హాజరయ్యారు. కొత్తచెరువు అప్గ్రేడ్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది కూడా పాల్గొన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో డీఎస్పీ విజయ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యంగా ప్రస్తుత సమాజంలో అతిపెద్ద సవాళ్లుగా మారుతున్న అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ లావాదేవీలు, ఫోన్ కాల్స్ ద్వారా జరిగే మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలు జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు.మహిళలు, చిన్నపిల్లలపై అఘాయిత్యాలు (పోక్సో): మహిళలపై జరిగే నేరాలకు సంబంధించిన చట్టాలు, రక్షణ మార్గాలు గురించి తెలిపారు.



# టిడిపి సభ్యత్వ నమోదు పార్టీకి రక్ష

**చనిపోయిన కార్యకర్త కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా అందజేసిన పరిటాల శ్రీరామ్**



ధర్మవరం రూరల్ అక్టోబర్ 18 (మేజర్ న్యూస్)తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు పార్టీ కార్యకర్తకు శ్రీరామరక్ష అని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు మండల పరిధిలోని పోతుకుంట బీసీ కాలనీకి చెందిన గుజ్జల ఆది నరసింహులు అనే టిడిపి కార్యకర్త ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. నరసింహులుకు టిడిపి సభ్యత్వ నమోదు ఉండటంతో... పార్టీ తరఫునుంచి ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కు అందింది. ఈ నేపథ్యంలో నరసింహులు సతీమణి లక్ష్మి ఇతర కుటుంబ సభ్యులు టిడిపి కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ ను కలిశారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పరిటాల శ్రీరామ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బీమా సౌకర్యాన్ని తీసుకొచ్చారన్నారు. గతంలో కేవలం 100 రూపాయలతో రెండు లక్షల రూపాయలు వరకు బీమా సౌకర్యం ఉండేదని.. కానీ ఇప్పుడు దానిని ఐదు లక్షల రూపాయలకు పెంచారన్నారు. కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు ఇది పెద్ద అండగా నిలుస్తోందన్నారు. కార్యకర్తల గురించి ఇంత గొప్పగా ఆలోచించిందన్నారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గొట్లూరు శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి విజయ్ సారథి, గొట్లూరు సింగల్ విండో చైర్మన్ మేకల రామాంజనేయులు, సింగల్ విండో డైరెక్టర్ రవి విజయ్ చౌదరి,అమర సుధాకర్, ,తలారి వెంకట లక్ష్మమ్మ , ఐ టీడీపీ రాము, నారాయణస్వామి, అనిల్ ,రవితేజ, రాము, పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు పర్యావరణ రక్షకుడిగా మారాలి

**- హరీష్ బాబు.**




**(శ్రీసత్యసాయిజిల్లా)ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ధర్మవరం పట్టణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర : స్వచ్ఛమైన గాలి ఆరోగ్యమైన జీవనం కార్యక్రమం ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పాల్గొని ప్రజలను స్వచ్ఛమైన, హరితమైన పర్యావరణం సృష్టించడంలో భాగస్వాములుగా మారాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం చెత్త తొలగింపు కార్యక్రమం మాత్రమే కాకుండా మన జీవన విధానంలో మార్పు తేవాల్సిన ఒక సాంస్కృతిక ఉద్యమమని, మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వంలో ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రత, హరిత వాతావరణం, ఆరోగ్యకర జీవన విధానంతో కూడిన ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే ఎన్డీఏ కూటమి లక్ష్యమని అన్నారు. ప్రజలందరూ స్వచ్ఛతను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని, స్వచ్ఛమైన గాలి అంటే ఆరోగ్యమైన జీవనం అని గుర్తుచేశారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటడం, టెర్రేస్ గార్డెన్ల ప్రోత్సాహం, రోడ్ల పక్కన మరియు కాలువల్లో చెత్త తొలగింపు కార్యక్రమాలు కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ప్రజలు తమ ఇళ్ల పైకప్పులపై టెర్రేస్ గార్డెన్లు ఏర్పాటు చేయడం ద్వారా పట్టణ ఉష్ణోగ్రతలు తగ్గించడమే కాకుండా కుటుంబ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని ఆయన సూచించారు. వాయు కాలుష్యాన్ని తగ్గించడంలో భాగంగా సైకిల్ వాహనాలు, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి పర్యావరణహిత రవాణా పద్ధతులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రతి పౌరుడు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి అందించడమే కాకుండా, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా ప్రతి వార్డు, ప్రతి వీధి, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజా ఆరోగ్యం పై అవగాహన పెంపునకు కృషి జరుగుతోందని హరీష్ బాబు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర అంటే అందరి కల, దాన్ని సాధించేది మన సమిష్టి కృషి ద్వారానే సాధ్యమని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ, డి.ఈ. వీరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, శాంసన్, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, జనసేన నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యామ్, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు డైరీలు పంపిణీ



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్ సవితమ్మ సహకారం మేరకు టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు స్కూల్ డైరీ పుస్తకాలు టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్, టీడీపీ మండల నాయకులు, నిత్యశ్రీ జ్యువెలర్స్ యజమాని నిమ్మల శ్రీధర్, మాజీ సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబెర్ దేవాంగం నాగరాజు, గిరిధర్ గౌడ్, బీజేపీ మండల కన్వీనర్ బోయ లక్ష్మి నారాయణ, జనసేన పార్టీ మండల కన్వీనర్ సంతోష్, సహకార బ్యాంకు డైరెక్టర్ నబీ రసూల్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవాంగం శ్రీనివాసులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ షేక్ అజ్మతుల్లా, మాజీ వార్డ్ మెంబర్ పసుపులేటి శ్రీనివాసులు, చాకలి రామచంద్ర, వేణు రాయల్, కురుబ మహేంద్ర, మామిడికాయల హరిప్రసాద్, కురుబ మల్లికార్జున, గంగిరెడ్డి యాదవ్, రోహిత్, మైనారిటీ యువ నాయకులు కలీం ఖాన్, వాల్మీకి సోమశేఖర్, గంగంపల్లి సుబహాన్, బూత్ కో కన్వీనర్ యూసుఫ్, స్టోర్ డీలర్ రమేష్, కురుమాల నరేంద్రతో పాటు స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలి. ఆర్డీవో మహేష్.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ వాతావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఆర్డీఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయి మనోహర్ అధ్యక్షతన మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామస్తులకు వాయు కాలుష్య కారణాలు, దాని పరిష్కార మార్గాలు, వాతావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల లాంటి వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఉపయోగ గురించి కూడా అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. అదేవిధంగా ప్రధానమంత్రి సూర్య గృహ సౌర పతకం గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని ప్రజలకు లబ్ధికరంగా ఉపయోగపడతాయని వారు మార్గ నిర్దేశములు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ మొక్కలు నాటే కార్యక్రమాలు కూడా వారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్, తిరువీధుల సుధాకర్, మోపూరి రామ్మోహన్, గుత్తా సూర్యనారాయణ, ఏపీఓ సుధాకర, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జె వి వి ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్

**- మండల స్థాయికి ఎంపికైన ముగ్గురు విద్యార్థులు.**



రామగిరి మేజర్ న్యూస్:రామగిరి మండలంలోని జడ్పీహెచ్ఎస్ నసనకోట పాఠశాలలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను జె వి వి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. నాగమణి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... జె వి వి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ను నిర్వహించామని ఈ టాలెంట్ టెస్ట్ కు 35 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ముగ్గురు విద్యార్థులు ఎంపిక చేసామని, ఎంపికైన వారిలో ప్రథమ స్థానం జాస్మిన్, ద్వితీయ స్థానం కావ్య, తృతీయ స్థానం నిహారిక లు మండల స్థాయికి ఎంపికయ్యారని ఆమె తెలిపారు. నవంబర్ 5 న మండల కేంద్రంలో జరిగే పోటీలకు పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్యాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున, మురళీధర్ రెడ్డి, రాజేశ్వరి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# బెలుగుప్పలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత**
**అధికారులు, నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి విశ్వనాథ్ రెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, జిల్లా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపీపీ పెద్దన్న, ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులు, నాయకులు పాల్గొని థీమ్ క్లీన్ ఎయిర్ (గాలి నాణ్యతను పెంచుదాం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకుందాం) శనివారం చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులు నాయకులు ఆధ్వర్యంలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయంఆవరణంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అధికారులు, నాయకులు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొదలుపెట్టి నిర్వహిస్తున్నారన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలవడం ఎంతో గొప్పదని, ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటుకోవాలన్నారు. చెట్లు పెంచే కార్యక్రమాన్ని ఉద్యమంగా చేపట్టాలని, థీమ్ క్లీన్ ఎయిర్ తో క్లీన్ ఎయిర్ రావాలంటే చెట్లనునాటి ఆక్సిజన్ పెంచుకోవాలని, గతంలో కంటే ఇప్పుడు ఉష్ణోగ్రత పెరిగిందని, మన పిల్లలు బతకాలంటే ఖచ్చితంగా చెట్లను నాటాలని, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పుష్పావతి, సర్పంచులు సాలిబాయి, రామ్మోహన్ చౌదరి, రామిరెడ్డి, ఎంపీటీసీలు శకుంతలబాయి, ఈశ్వరప్ప డీటీ లు మధుసూదన్ రావు, గురుబ్రహ్మ, ఆర్ఐ నగేష్, ఏపీవో మురళీకృష్ణ, ఈఓఆర్డి గోపాల్, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా టపాసులు విక్రయించినా, నిల్వ ఉంచినా చర్యలు తప్పవు

- ఎస్సై నాగ మధు



కనేకల్లు, మేజర్ న్యూస్ : టపాసుల విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు బాణసంచా విక్రేతలు పాటించాల్సిందే నని ఎస్ఐ నాగ మధు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ దీపావళి పర్వదినాన టపాసులు కాల్చేటప్పుడు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. కణేకల్ మండలంలో ఎక్కడైనా టపాసులు అక్రమంగా విక్రయిస్తున్నా, నిల్వ ఉంచినా ఏ చిన్న ప్రమాదం జరిగిన వెంటనే డయల్ 100, 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం తెలిపిన చాలు, అక్రమంగా టపాసులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్సై నాగమధు పేర్కొన్నారు. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు టపాసులు కాల్చాలి. ఇళ్లలోపల కాకుండా బయట ఖాళీ ప్రదేశాల్లో బాణసంచా కాల్చాలి. తారాజువ్వలాంటి టపాసులను గడ్డి వాములు, గుడిసెలు, పెట్రోలు బంకులు వద్ద కాల్చరాదు. విద్యుత్ తీగలు, చెట్లు కింద కాలిస్తే ప్రమాదం జరిగే వీలుంది. బాణసంచా కాల్చేటప్పుడు సింథటిక్ దుస్తులు కాకుండా తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి. సరదా కోసం చేతులతో పట్టుకుని టపాసులు కాల్చరాదు. సగం కాలిన, ఆరిపోయిన టపాసులను తిరిగి కాల్చే ప్రయత్నం చేయరాదు. అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ - 100, 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేయాలి. బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వలపై సమాచారాన్ని చేరవేసిన వెంటనే తగు చర్యలు తీసుకోవడంతో పాటు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఎంపీడీవో రవి ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛమైన గాలి అనే అంశంలో భాగంగా పర్యావరణాన్ని, పరిశుభ్రతను పాటిస్తూ కాలుష్య నివారణ కొరకు మొక్కలు నాటారు. కాలుష్య నివారణలో భాగంగా ఒక నెలలో ఒకరోజు వాహన రహితంగా ప్రయాణించాలని సూచించారు. చెట్లు పెంచుదాం కాలుష్యాన్ని అరికడదాం, గాలి నాణ్యతను పెంచుదాం ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకుందామని నినదించారు. పాఠశాల విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పయ్యావుల కాలనీలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఎంఈఓ హెచ్ ఈశ్వరప్ప, హౌసింగ్ ఏఈ అశ్వర్థ మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఎంఈఓ లు హెచ్. ఈశ్వరప్ప, రమాదేవి, జూనియర్ కళాశాల పి.డి కాశీ విశ్వనాథ్ రెడ్డి, పిడి మారుతి, వార్డ్ మెంబర్లు రామాంజనేయులు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ఎం జయప్రకాష్ గౌడ్, ఉపాధి ఏపీవో సుజాత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అధిక రేట్లకు టపాసులు విక్రయించిన.. నిల్వ ఉంచిన చర్యలు తప్పవు - ఎస్సై



**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అధిక రేట్లు టపాసులు విక్రయించిన నిల్వ ఉంచిన కఠిన చర్యలు తప్పు అని ఎస్ఐ లోకేష్ మీడియాకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధన ప్రకారము మండలంలోని వివిధ గ్రామాలలో టపాసులు అధిక రేట్ల విక్రయిస్తే నిలువ ఉంచిన కఠిన చర్యలు తప్పవు బాణసంచార లైసెన్స్ కలిగిన దుకాణదారులు మాత్రమే టపాసులు విక్రయించాలని లైసెన్స్ లేని దుకాణదారులు విక్రయిస్తే నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రజలు పిల్లలు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ లోకేష్ తెలిపారు. శనివారము ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ మండలంలోని దీపావళి పర్వదినం సంతోషంగా జరుపుకోవాలని టపాసులు కాల్చే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా పిల్లల పట్ల జాగ్రత్త తీసుకోవాలని పెద్దలు పర్యవేక్షణలో టపాసులు కాల్చాలని ఇల్లు లోపల టపాసులు పేల్చరాదు. కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలి సరదా కోసం చేతులలో కాల్చరాదు. దీపాలు లాంతర్ల దగ్గర ఉంచరాదు కొవ్వొత్తుల ద్వారా కాల్చాలి రెండు బకెట్ల నీళ్లు సిద్ధంగా ఉంచుకోవాలి. సగం కాలిన తర్వాత టపాసులు ముట్టుకోరాదు. మండలంలోని ప్రమాదల జరిగే అవకాశం ఉంటే 100, 112 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## పాల్తూరు పీహెచ్సీ ఆధ్వర్యంలో స్వచ్ఛ్ ఆంధ్ర ఆరోగ్యాంధ్ర




విడపనకల్, మేజర్ న్యూస్ : మండలంలోని పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర ఆరోగ్యాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛమైన గాలి అన్న అంశంపై హెల్త్ సూపర్వైజర్లు సుధాకర్, యశోదమ్మ ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి అందాలంటే పచ్చదనాన్ని పెంపొందించాలని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే చెట్లు వాయు కాలుష్యాన్ని నియంత్రిస్తాయని చెప్పారు. కలుషిత వాతావరణం నిర్మూలించేందుకు గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ రామాంజనమ్మ, స్టాఫ్ నర్స్ కల్పన, హెల్త్ అసిస్టెంట్ ఎం నాగరాజు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది విజయ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్మవారి పల్లిలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ డోర్ టూ డోర్ కార్యక్రమం



గోరంట్ల, మేజర్ న్యూస్ : రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి యస్. సవితమ్మ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సూపర్ జి ఎస్ టి - సూపర్ సేవింగ్స్ డోర్ టూ డోర్ కార్యక్రమం శనివారం టీడీపీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలోని కమ్మవారిపల్లి గ్రామంలో డోర్ టూ డోర్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు టీడీపీ మండల నాయకులు నరేంద్ర రాయల్, పచ్చ అశోక్ కుమార్, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, ఉత్తమ రెడ్డి, వెంకటేష్, పట్టాభి రామయ్య, కసిరెడ్డి పల్లి రాజారెడ్డి, ప్రతాప్ నాయుడు, రోహిత్, శ్రీనివాసులుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## యాడికిలో ఆధార్ కేంద్రం ప్రారంభం



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ఎంపీడీవో సమావేశ భవనం నందు ఆధార్ సేవలు శుక్రవారం నుండి లాంఛనంగా ప్రారంభించినట్లు ఎంపీడీవో వీర్రాజు తెలిపారు. ఆధార్ కార్డులలోని పేరు మార్పు, చిరునామా మార్పులతో పాటు ఆధార్లోని పలు మార్పులు, చేర్పులు ఈ ఆధార్ కేంద్రం నందు సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాయల్ చెరువు గ్రామం సచివాలయంలో ఆధార్ కేంద్రం నిర్వహిస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు.

## రాధాస్వామి స్కూల్ లో ఎల్లో డే



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో శ్రీ రాధాస్వామి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఎల్లోడే కార్యక్రమం శనివారం కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి మూడో శనివారం ఆనవాయితీగా పాఠశాలలో నిర్వహించే కలర్ డే లో భాగంగా ఈ శనివారం ఎల్లో కలర్ డే కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు సుశీలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులందరు ఎల్లో రంగు దుస్తులతో పాఠశాలకు వచ్చారు. ఎల్లో కలర్ గలిగిన పండ్లు, పూలు, కూరగాయలు, వస్తువులు, ఆట వస్తువులతో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. అనంతరం ఎల్లో కలర్ లో ఉన్న, పండ్లు, కూరగాయలు వాటిని మనం తీసుకోవటం వల్ల కలిగే లాభాలు, వాటి నుండి మనకు లాభించే విటమిన్ ల గురించి పిల్లలకు ఉపాధ్యాయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారుతీ, రంగనాయకులు, హనుమంత రాయుడు, దిలీప్,యామిని, ఉమాదేవి, తేజస్విని, మౌనిక, హరిత, ప్రతిభ, వీరదేవి, కేరళ టీచర్స్ ప్రణీత డయల్, షెని డయల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ 2.0 కొత్త పన్నుయుగం

**మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, విద్యుత్ శాఖ డిఈ రాజశేఖర్**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని విద్యుత్ శాఖ కార్యాలయం శనివారం సూపర్ గిఫ్ట్, జీఎస్టీ 2.0 అవగాహన సదస్సును డిఈ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, డిఈ రాజశేఖర్ మాట్లాడుతూ 2040 సంవత్సరంలోపు భారతదేశం పూర్తిగా డిజిటల్ ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్నారు. ప్రతి కొనుగోలు, ప్రతి అమ్మకం ఒకే క్లిక్ తో ప్రభుత్వం డేటాబేస్ లో నమోదు అవుతుందన్నారు. ప్రతి పౌరుడు జిఎస్టి 2.0 వన్ నేషన్ వన్ ట్రాన్సాక్షన్ ను గర్వంగా చెప్పుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పంచాయతీ కన్వీనర్గా నేతిమల్లికార్జున



కుందుర్పి, మేజర్ న్యూస్ : వైసీపీ పంచాయితీ కన్వీనర్ గా నేతిమల్లికార్జున్, కార్యదర్శిగా కురుబ హనుమంత రాయుడులను ఎంపిక చేసినట్లు వైసిపి మండల కన్వీనర్ హనుమంతరాయుడు తెలిపారు. మండల కేంద్రంలో స్థానిక అల్లీపీరస్వామి ఆశ్రమంలో శనివారం వైసీపీ మండల కన్వీనర్ హనుమంతరాయుడు అధ్యక్షతన కుందుర్పి పంచాయతీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయితీ నూతన కన్వీనర్ గా మల్లికార్జున, కార్యదర్శిగా హనుమంతరాయుడు మరో 13మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం నాయకురాలు నాగలక్ష్మి, బెల్గారి రామ్మూర్తి, వార్డ్ మెంబర్ మంజునాథ్, ఐటి విభాగం జిల్లానాయకులు నరేష్, వైసీపీ అనుబంధ సంఘాల నాయకులు హనుమేష్, యాలం మంజునాథ్ హనుమప్ప, సజ్జల నాగేంద్ర అనేక మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి మహర్షి జయంతి వేడుకలు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో త్యాగరాజు నగర్ లో నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి ఈ రమేష్ కుమార్ హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీడీపీ నాయకులు రమణ, మూర్తి, ఖలీమ్, రమేష్, శ్రీధర్, మంజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ వాలీబాల్ క్రీడలకు నిజవల్లి విద్యార్థుల ఎంపిక



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నిజవల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జోనల్ వాలీబాల్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు తెలిపారు. అదే పాఠశాలలో చదువుతున్న మంజునాథ, శశికుమార్, నాగరత్నమ్మలు జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక కావటం పట్ల పాఠశాల పీడీ అఖిల, పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

# వైయస్సార్సీపి ఎంపీటీసీను ప్రలోభాలకు గురి చేస్తున్న ఎంపీపీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప ఇంటిలో వైఎస్ఆర్ సీపీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొని విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాదాపు నాలుగు సంవత్సరాలు కిందట సెప్టెంబర్ 23 వైఎస్ఆర్సిపి పార్టీ తరపున 12మంది ఎంపీటీసీలుగా నిలబడగా 12మంది వైసీపీ తరపున గెలుపొందారని, దుద్దేకుంట ఎంపీటీసీ పెద్దన్న నాకు మొదటిగా ఎంపీపీగా అవకాశం కల్పించాలని, ఎంపిటిసిలు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి దగ్గర మాట్లాడి మొదటి రెండు సంవత్సరాలు ఎంపీపీగా ఎన్నుకోవడం జరిగిందని, ఎంపీపీగా ఎన్నుకున్న తర్వాత ఎప్పుడు గాని ఎంపీటీసీ లతో సమావేశం నిర్వహించి, ఏ ఎంపిటిసికి గ్రాంట్ ఇచ్చిన పాపన పోలేదని, బూదవర్తికి మాత్రం మూడు లక్ష రూపాయలు గ్రాంట్ ఇవ్వడం జరిగిందని, ఎప్పుడు గానీ ఎంపీటీసీలతో చర్చించి ఏ ఏ సమస్యలు ఉన్నాయని ఎప్పుడు అడగలేదన్నారు. ఎంపీపీ కాకముందు ఒక అగ్రిమెంటులో మొదటి ఎంపీపీ కు రెండు సంవత్సరాలు, తర్వాత మూడు సంవత్సరాలు ఎంపీపీగా వరలక్ష్మికి ఇవ్వాలని అగ్రిమెంట్ రాసుకోవడం జరిగిందని, వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున ఎంపీపీ అయిన పెద్దన్న దుద్దేకుంటలో అరకొర మెజార్టీతో గెలవడం జరిగిందని, శ్రీరంగాపురం ఎంపీటీసీగా వరలక్ష్మి అధిక మెజార్టీతో ప్రజలు గెలిపించరని , మూడు సంవత్సరాల్లో కూడా మండలాన్ని ఎలాంటి అభివృద్ధి చేయకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపిలో చేరడం జరిగిందని, మండల అభివృద్ధికి పాటుపడని ఎంపీపీ పై వైయస్సార్సీపి ఎంపీటీసీలు 9మంది ఈ నెల మూడవ తేదీ ఆర్డీవో సమక్షంలో ఎంపీపీ పై అవిశ్వాసం తీర్మానం పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, ఆర్డిఓ 15 రోజు లోపల నోటీసులు పంపి అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేస్తామన్నారు. రెండు మూడు రోజుల నుంచి వైఎస్ఆర్సిపి ఎంపీటీసీలకు అవి చేస్తాం ఇవి చేస్తామని ఎంపీటీసీలకు ఎంపీపీ పెద్దన్న ప్రలోభాలకు గురి చేస్తున్నారని ఎంపీపీ ఎన్ని చేసినా చివరి వరకు పోరాడుతామని సమావేశంలో తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు వరలక్ష్మి, ప్రభావతమ్మ, రేఖమ్మ, నాగరత్నమ్మ, సురేష్, ప్రసాద్ వీరబొమ్మన్న, నాయకులు మండల కన్వీనర్ మచ్చప్ప, శివలింగప్ప, శ్రీనివాసులు, అంకంపల్లి శ్రీనివాసులు, పాతన్న, పూల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు పెంచుదాం - మంచి ఆరోగ్యాన్ని పంచుదాం




**ఏపీడి రమేష్ నాయక్**

కుందుర్పి, మేజర్ న్యూస్ : చెట్లను పెంచి మంచి ఆరోగ్యాన్ని పంచుదామని కళ్యాణదుర్గం ఏపీడి రమేష్ నాయక్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపల్ వసికెరప్ప అధ్యక్షతన శనివారం స్వర్ణాంధ్రప్రదేశ్ - స్వచ్ఛఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా క్లీన్ ఎయిర్ ( స్వచ్ఛమైన గాలి) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా అతిథిగా విచ్చేసిన ఏపిడి రమేష్ నాయక్, ఎంపీడీఓ మాధవిలు పర్యావరణాన్ని పరిశుభ్రతను పాటిస్తూ కాలుష్య నివారణ కొరకు మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ మనం మొక్కలనాటి మంచి ఆరోగ్యాన్ని అందరికీ పంచుదాం అన్నారు. అదేవిధంగా కాలుష్య నివారణ కొరకు నెలలో ఒకరోజు వాహన రహితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, యన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉమామహేశ్వర, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ నాగేంద్ర, ఉపాధిహామీ ఏపీఓ మురళి, పంచాయితి కార్యదర్శి యల్లక్క, కళాశాల, సచివాలయం సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ముద్దలాపురంలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర"



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్** : ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంను శనివారం ఉదయం 10గంటలకు ముద్దలాపురం గ్రామం నందు డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీరాముని దేవాలయం దగ్గర మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రంగనాయకులు, నాయకులు మల్లేష్, బాధపల్లి, పంచాయతీ కార్యదర్శి యోగేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు శివ మూర్తి, దశరథ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకి సేవ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే లక్ష్మీ నరసింహ స్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపి, ఉత్సవమూర్తులను ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. తదనంతరం లక్ష్మీ నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యమంలా స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

**చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

కూడేరు మేజర్ న్యూస్:-కూడేరు మండల కేంద్రంలో శనివారం అక్టోబర్ నెల థీమ్ క్లీన్ ఎయిర్ (గాలి నాణ్యతను పెంచుదాం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకుందాం)తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితరులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముందుగా కడదరకుంట రోడ్డులోని భగవతి ఫంక్షన్ హాల్ నుంచి మెయిన్ రోడ్డు వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎంపీ, జిల్లా కలెక్టర్ ప్రారంభించి.. విద్యార్థినీవిద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పి.భవాని రవికుమార్, సర్పంచ్ లలితమ్మ, డిఎఫ్ఓ గురు ప్రభాకర్, డిపిఓ నాగరాజు నాయుడు, జడ్పి సీఈఓ శివశంకర్, డ్వామా పిడి సలీం భాష, డిఆర్డీఏ పిడి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఈఓఆర్డీ రాధాకృష్ణ, మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి, సిఐ రాజు, ఎంఈఓలు ఎండి.గౌస్, సాయికృష్ణ, ఎపిఎం ఫిలిప్స్, ఏపిఓ పోలేరయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఫ్లోరెన్స్ దీప, విద్యార్థినీవిద్యార్థులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మండల కేంద్రంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీ, జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇక్కడ వర్మీకంపోస్టు తయారు చేయాలని, అమ్మకాలు చేపట్టాలని, నిత్యం నీరు పెట్టాలని, నాడర్ ఫిట్స్ ను ఉపయోగించాలని ఎంపీ, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తదనంతరం అక్కడే ఎంపీ, కలెక్టర్ మొక్కలు నాటారు.

తదనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో మానవహారం %డ% స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఆ తరువాత అక్కడే ఎంపీ, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి, సచివాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా విద్యుత్ ఎస్ఈ కార్యాలయం డిఈఈ రామకృష్ణ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ యోజన పథకం, పీఎం కుసుమ్ పథకం కింద కలిగే లబ్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో గొప్ప మనసుతో మొదలుపెట్టి నిర్వహిస్తున్నారన్నారు. దేశంలో స్వచ్ఛభారత్ మిషన్ లో ఆంధ్రప్రదేశ్ ఈ సంవత్సరం మొట్టమొదటి స్థానంలో రావడం అనేది ఎంతో గర్వకారణం అని, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో అనంతపురం జిల్లా మొదటి స్థానంలో నిలవడం ఎంతో గొప్పదని, ఇది జిల్లా కలెక్టర్, అధికారుల పనితనాన్ని గుర్తుచేస్తుందన్నారు. అనంతపురం వెనుకబడిన జిల్లా కాదని, అవకాశం ఇస్తే అద్భుతాలు



సృష్టిస్తామనేది స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణతో అందరికీ చూపించగలిగామన్నారు. ఈ కార్యక్రమం అమలుతో పరిసరాలు బాగుండాలని, అప్పుడే సమాజం బాగుంటుందని, సమాజం బాగుంటే రాష్ట్రం బాగుంటుందని, దాని ద్వారా దేశం బాగుంటుందనే ఆలోచనతో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఒక ఉద్యమంలా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ నెల థీమ్ క్లీన్ ఎయిర్ తో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించామన్నారు. జిల్లాలో 9 శాతం మాత్రమే చెట్లతో ఉన్నాయని, మిగిలిన అన్ని ఓపెన్ గా ఉన్న భూములు ఉన్నాయని, చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. జిల్లాలో సుమారు 25 లక్షల జనాభా ఉందని, ప్రతి ఒక్కరూ ఒక్కొక్క చెట్టుని కాపాడినట్లైతే 25 లక్షల చెట్లు ప్రతి సంవత్సరం పెంచగలుగుతామని, అలా చేస్తేనే కార్యక్రమం ముందుకు వెళుతుందన్నారు. , స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ యోజన పథకం కింద సబ్సిడీ ఇవ్వడం జరుగుతోందని, సోలార్ ప్యానల్స్ అమర్చుకోవడం ద్వారా ప్రతినెల కరెంట్ బిల్లు తగ్గిపోతుందన్నారు. పొదుపు సంఘాల సిబ్బంది కూడా దీనిని ఉపయోగించుకోవాలన్నారు. ఈ పథకం గురించి గ్రామాల్లో అందరికీ తెలియజేయాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో తయారుచేసే ఎరువులను కూడా అందరూ తీసుకెళ్లాలని, అందరికీ ఈ విషయమై అవగాహన కల్పించాలన్నారు.ఈ సందర్భంగా స్టేట్ స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పి.భవాని రవికుమార్ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద పరిశుభ్రత కార్యక్రమాలను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ చేపట్టాలన్నారు. చెట్లను బాధ్యతగా నాటాలని, వాటిని కాపాడుకోవాలని సూచించారు.అనంతరం డిఆర్డీఏ కింద స్త్రీనిధి రుణాలు చెల్లించు కాలం మరియు నెల వాయిదా వివరాలకు సంబంధించిన పోస్టర్ ను ఎంపీ, జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఆ తరువాత క్లాత్ బ్యాగ్ లను, మొక్కలను పంపిణీ చేశారు. క్లాప్ మిత్రలను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది,పాల్గొన్నారు.

## దీపావళి పటాకుల షాపుల తనిఖీ: జాగ్రత్తలపై ఇన్‌స్పెక్టర్ జి.మారుతి శంకర్ సూచనలు



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** దీపావళి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ జి.మారుతి శంకర్ శనివారం కొత్తచెరువు గ్రామంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన పటాకుల షాపులను తనిఖీ చేశారు. దీపావళి సందర్భంగా మొత్తం 10 పటాకుల దుకాణాలు ఏర్పాటు చేయగా, ఇన్స్పెక్టర్ ప్రతి షాపును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా షాపు యజమానులకు పలు ముఖ్యమైన భద్రతా జాగ్రత్తలను మరియు నిబంధనలను ఆయన సూచించారు. ?ముఖ్యంగా, అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలు, నిల్వ ఉంచే విధానం, విక్రయించేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు మరియు అగ్నిమాపక పరికరాల లభ్యత వంటి అంశాలపై ఆయన దృష్టి సారించారు. అనుమతి పొందిన పరిమితికి మించి పటాకులను నిల్వ చేయరాదని, అలాగే విక్రయ ప్రాంతంలో ధూమపానం వంటి చర్యలను అనుమతించకూడదని ఆయన వ్యాపారులకు స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## రైతు ఫిర్యాదుతో సాయి గణేష్ ఆగ్రోస్ ఏజెన్సీలో వ్యవసాయ అధికారి తనిఖీలు

### నాణ్యతలేని ఎరువు అమ్మకాల నిలుపుదల

### -నమూనా సేకరించి ల్యాబ్ కి వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** కూడేరు మండలం కమ్మూరు గ్రామానికి చెందిన రైతు ఎం లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు అనంతపురం వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఆదేశాలతో నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ సాయి గణేష్ ఆగ్రోస్ ఏజెన్సీ దుకాణంపై అనంతపురం ఏవో వెంకట్ కుమార్ శనివారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో వెంకట్ కుమార్ మాట్లాడుతూ రైతు లక్ష్మీనారాయణ తన దానిమ్మ పంట కోసం ఫార్ములా నెంబరు నాలుగు, 19 19 19 ఎరువును సాయి ఆగ్రోస్ ఏజెన్సీలో కొనుగోలు చేశారని, అయితే పంటలో సరైన ఆశాజనకమైన ఫలితాలు రాకపోవడంతో... ఎరువులు నాణ్యత పై అనుమానం వచ్చి .. జిల్లా వ్యవసాయ అధికారికి సదరు రైతు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదు మేరకు సాయి గణేష్ ఆగ్రో ఏజెన్సీలోని ఏరీస్ ఫార్ములా నెంబర్ 4 అగ్రోమిన్ మ్యాక్స్ ను 112 ప్యాకెట్లు, మొత్తం 56 కేజీ లు అమ్మకాలను నిలుపుదల చేసి నమూనాను సేకరించి పరీక్ష నిమిత్తము ల్యాబ్ కు పంపినట్లు వ్యవసాయ అధికారి వెంకట్ కుమార్ తెలిపారు.

## మండల సమాఖ్య నూతన సభ్యురాల ఎంపిక



**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలం విజయ లక్ష్మి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో 23 వ వార్షికోత్సవ వేడుక నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో 2024,2025 లో జరిగిన అభివృద్ధి గురించి వివరించడం జరిగింది. 2025,26 లో చేరవలసిన పనులకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా వెటర్నరీ డాక్టర్ ,ఎంఈఓ లు హాజరయ్యారు. మండల సర్వసభ్య సమావేశంలో రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నూతన మండల సమాఖ్య పాలన సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. మండల సమాఖ్య అధ్యక్షురాలుగా శింగనమలకు చెందిన శాంతి,కార్యదర్శిగా బండమీదపల్లి భారతి,ఆదిలక్ష్మి, పెద్దక్క, మణి ఎంపిక చేసినట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో గ్రామ సంఘాల నాయకురాలు,ఏపిఎం ఈశ్వరయ్య, సిసియస్ రంగప్ప,వెంకటేష్,నరసింహమూర్తి, సరస్వతి, కులశేఖర్ రెడ్డి,ఎంఎస్ అకౌంటెడ్ నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి టోర్న మెంట్

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: ఎస్ జి ఎఫ్ మండల స్థాయి పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొట్నూరు నందు 18.10.2015 మధ్యాహ్నం 2 గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.శోభరాణి , చంద్రశేఖర్ ఘనంగా ప్రారంభించారు. హిందూపురం మండలంలోని అన్నీ హైస్కూల్స్ నుండి సుమారు 120 మంది క్రీడాకారులు, వ్యాయమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వాలీ బాల్ నందు అత్యుత్తమ ప్రదర్శన చేసిన వారిని డివిజనల్ స్థాయి పోటీలకు ఎన్నిక చేశారు. కొట్నూరు పాఠశాల అండర్-17 బాయ్స్" నందు నిశాంత్ మణియ నిశాంత్ శరత్ బాబులు అండర్ -17 బాలికల విభాగంలో బేబీ , మహిత ఎన్నిక అయ్యారు. వివిధ పాఠశాలల పీ డీ లు సురేష్ కుమారు, నాగమణి, శ్రీరామ్ నాయక్, రంగస్వామి, సావిత్రి పాల్గొన్నారు. వాలీబాల్ సెలెక్షన్స్ నిర్వహించినందు పాఠశాల రమణను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అభినందించారు.

## స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

**తనకల్లు ,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈతోడు గ్రామంలో శనివారం స్వచ్ఛ భారత్%-%స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఎంపీడీవో రామానాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. శుభ్రమైన గ్రామం, ఆరోగ్యమైన జీవితం, మన ఊరు మన బాధ్యత, ప్రతి ఇల్లు శుభ్రంగా ఉంచుదాం వంటి నినాదాలతో విద్యార్థులు ప్రజల్లో సందేశాన్ని విస్తరించారు. తదనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం చేపట్టి పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామా నాయక్ మాట్లాడుతూ శుభ్రత అంటే కేవలం చెత్త తొలగించడం కాదు, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణానికి ఇది మొదటి అడుగు. ప్రతి ఇంటి వద్ద చెత్త వేరు చేయడం, వర్షపు నీటిని నిల్వ చేయడం, పచ్చదనం పెంచడం వంటి చర్యలతో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా మార్చవచ్చు అన్నారు. ఈ సందర్భంగా ఈవో ఆర్.డి. వెంకటేశ్వర్లు, సర్పంచ్



నాగేంద్రబాబు, హెచ్.ఎం. తిరుపాల్ నాయక్, ఏపీఎం జయంతి, ఏవో భారతి, ఏపీవో మరియమ్మ, అంగన్వాడీ సూపర్వై జర్ జయమ్మ, హెల్త్ సూపర్వైజర్ సూర్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగభూషణం, తెదేపా నాయకులు మురళీ, గంగాధర, కిష్టప్ప, శివశంకర, లక్ష్మీపతి, రియాజ్, ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మహిళా పోలీసులు, ఆనిమేటర్లు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు సైతం ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు శనివారం చైర్ పర్సన్ భూమా రాగిణి అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. క్లీన్ ఎయిర్ థీమ్ లో భాగంగా యార్డ్ నందలి వ్యాపారస్తులకు, హమాలీలకు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. చెత్తవేయుటకు నిర్ధారించిన ప్రదేశములో మాత్రమే వేయవలెనని తెలిపారు. అలా కాకుండా ఎక్కడ పడితే అక్కడ మార్కెట్ యార్డ్ లో చెత్త వేస్తే ఆ చెత్త వేసిన వారిని కనుగొని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వాతావరణ కాలుష్యము తగ్గించుటకు సొంత వాహనాల వాడకము తగ్గించి, ప్రజారవాణా వాహనముల వాడకము ద్వారా వాతావరణ కాలుష్యాని తగ్గించవచ్చుని అన్నారు. అలాగే మోటార్ వాహనముల వాడకాన్ని స్వల్ప దూరాలకు వెళుటకు ప్రత్యామ్నాంగా నడక మరియు సైక్లింగ్ వాడడము ద్వారా మన ఆరోగ్యము మరియు పర్యావరణము కాపాడుకోవచ్చని మార్కెట్ యార్డ్ నందు రైతు సోదరులకు, వ్యాపారస్తులకు, హమాలీలకు అవగాహన కల్పించారు.

## ఆమిదాల గొంది శ్రీరామరెడ్డిని పరామర్శించిన వైసిపి నాయకులు కార్యకర్తలు

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఆమిదాల గొంది గ్రామానికి చెందిన వైసిపి, సీనియర్, నాయకుడు. శ్రీరామరెడ్డి,గత కొద్ది రోజుల క్రితం ద్విచక్ర వాహనం అదుపు తప్పి ప్రమాదానికి గురికావడంతో బాధితుడు బెంగళూరు లోని ఇండియన్ హాస్పిటల్ లో చికిత్సపొంది తిరిగి తన స్వగ్రామమైన ఆమిదాలగొంది లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీరామరెడ్డిని పరామర్శించిన మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి,యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి,పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొత్తలం నరసింహప్ప,సీనియర్ నాయకులు టీడీపల్లి, రంగనాథ్,మరువపల్లి రుద్రప్ప,తదితరులు పరామర్శించడం జరిగినది.







## మీ పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించండి

### పేరెంట్స్ మీటింగ్ లో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** మీ పిల్లలను కళాశాలకు పంపించినంత మాత్రాన మీ బాధ్యత తీరిపోదని, వారు సక్రమంగా కళాశాలకు వెళుతున్నారా? లేదా? ఎలా చదువుతున్నారు? పరీక్షల్లో మార్కులు ఎలా వచ్చాయి? అనే విషయాలను కనుగొని పిల్లల భవిష్యత్తుపై దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆమె అధ్యక్షతన విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. 15 రోజులకోమారు తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి వివరాలు తెలుసుకుంటే విద్యార్థులు మరింత బాగా చదవడానికి వీలుంటుందన్నారు. అలాగే ఇళ్లల్లో కూడా ఉదయం, సాయంత్ర వేళల్లో పిల్లలను చదివించాలని తెలిపారు. అలాగే సమయానికి కళాశాలకు పంపాలని ఆమె తల్లిదండ్రులను కోరారు. అనంతరం ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థుల కోరిక మేరకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులు క్రమశిక్షణ తో చదువుకోవాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సుందరీకరణలో భాగంగా కళాశాల ప్రహరీ గోడలకు రంగులు వేయడానికి ఆర్థిక సహాయం చేసిన పురప్రముఖులను కళాశాల అధ్యాపక బృందం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ నాగరాజు, సీనియర్ అధ్యాపకులు నగేష్, కె. వీరేష్ లు విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అధ్యాపకులు ఆదిల్ భాష శ్రీనివాసులు, నజీర్, సయ్యద్ యూనస్, ఎర్రన్న, బయ్యపురెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన నవీన్ నిశ్చల్

### అభిమానులకు బాణసంచాల అందజేసిన నవీన్ నిశ్చల్

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** దీపావళి పర్వదినాన సందర్భంగా నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ రాజకీయ నాయకుడు.సమాజ సేవకుడు నవీన్ నిశ్చల్.ఈ సందర్భంగా సాయి ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో ట్రస్ట్ చైర్మన్ నవీన్ నిశ్చల్ ఎంతో దృఢ సంకల్పంతో తన అభిమానులకు. మీడియా ప్రతినిధులకు బాణసంచాల అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో నవీన్ నిశ్చల్ మిత్రమండలి సభ్యులతో ఆత్మీయ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి భారతీయ సాంప్రదాయ సంస్కృతి పండుగలలో దీపావళి పండుగకు ప్రత్యేక స్థానం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని అందరూ సుఖ సంతోషాలతో ప్రశాంత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలని నవీన్ నిశ్చల్ కోరారు. చీకటిని చీల్చి వెలుగులు అందించే పండుగ దీపావళి,



చెడుపై మంచి సాధించి విజయానికి నాంది పలికేదే దీపావళి పండుగని నవీన్ నిచ్చల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫాజుల్, నర్సింహా రెడ్డి (చంటి ), శామీమ్ తాజ్, జబి, కిరణ్ గౌడ్, వైస్ దాదు, నవీన్, అభిషేక్, సాయికుమార్, రవి, మమత, నరసింహులు, తదితరులు పాలుగోన్నారు.